# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 110 | శనివారం 19 -04 -2025 | పేజీలు : 12 | వెల-6




# వైసీపీ డైవర్షన్ రాజకీయం

## మంత్రులు అనగాని, గొట్టిపాటి, సత్యకుమార్, సవిత ధ్వజం

'జగన్ ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తుందనే విషయం తెలిసే టీటీడీ గోశాలపై వైసీపీ రాజకీయం చేస్తోంది. జగన్ అక్రమాల గురించి చర్చ జరగకుండా నీచమైన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు' అని మంత్రులు అనగాని, గొట్టిపాటి, సవిత, సత్యకుమార్ మండిపడ్డారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో శుక్రవారం నిర్వహించిన అభివ ృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, భూమి పూజలలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మీడియాతో మట్లాడారు. మంత్రి అనగాని మాట్లాడుతూ, 'ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ద ృష్టి సారించారు. సోలార్ ఇండస్ట్రియల్ హబ్‌గా అభివ ృద్ధి చేస్తున్నారు. జగన్ అక్రమ ఆస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయాన్ని తెలుసుకొని డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ చేశాం. గో సంరక్షణ భేషుగ్గా ఉందని అందరూ ప్రశంసిస్తున్నారు. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తాం. దోషులను కఠినంగా శిక్షిస్తాం' అన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ, మడకశిర నియోజకవర్గంలోని చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని అన్నారు. మడకశిరలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం మరో మూడు సబ్‌స్టేషన్‌లను మంజూరు చేశామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ..

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ



**భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు**

**స్వాగతించిన పవన్ కల్యాణ్**

**భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి**

**మన ప్రాచీన విజ్ఞాన సంపదకు**

**ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ**

భారతదేశపు అమూల్యమైన సాంస్క ృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందరరేగా భారతదేశ సంస్క ృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్క ృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీక ృష?ని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

-మిగతా 2లో

# బెట్టింగ్ యాప్స్‌పై కఠిన చర్యలు: లోకేశ్

బెట్టింగ్ యాప్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ ముప్పునకు చరమగీతం పాడటానికి చట్టపరమైన అన్ని మార్గాలను అన్వేషిస్తామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. కొంతకాలంగా బెట్టింగ్ యాప్‌లపై 'నా అన్వేషణ' యూట్యూబర్ అన్వేష్ పోరాటం చేస్తున్నాడు. గోవిందా అనే పేరుతో బెట్టింగ్ యాప్స్ నడుపుతున్నారని, వాటిని అడ్డుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌ను కోరుతూ ఎక్స్‌లో అతను పోస్ట్ చేశాడు. దీనిపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "బెట్టింగ్ యాప్స్ జీవితాలను నాశనం చేస్తున్నాయి. ఇక ఇది ఆగాలి. బెట్టింగ్ యాప్‌ల బారిన పడకుండా అవగాహన కల్పించడంతో పాటు ఆ యాప్‌లపై కఠిన చర్యలు తీసుకోవడమే పరిష్కారం. దేశానికి ఆదర్శంగా నిలిచేలా యాంటీ బెట్టింగ్ పాలసీని రూపొందిస్తున్నాం" అని పేర్కొన్నారు



# చివరి రక్తపు బొట్టు వరకు బీసీల కోసమే

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**నాగర్‌కర్నూల్‌లో బీసీ జన చైతన్య సభ**

పదవులపై ఎప్పుడూ ఆశ పె ట్టుకోలేదని, తన చివరి రక్తపు బొట్టు వరకు బీసీల కోసమేనని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఇక ముందు ఎట్టి పరిస్థితిల్లోనూ అగ్రకుల పార్టీలకు సేవ చేసేది లేదని స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్ హాలులో, బీసీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బీసీ జన చైతన్య సభ నిర్వహించారు. పూలే ట్రస్టు వ్యవస్థాపకుడు పచ్చిపాల సుబ్బయ్య అధ్య క్షతన నిర్వహించిన ఈ సభకు ముఖ్య అతిథి గా ఎమ్మెల్సీ




# భూకబ్జాలను సహించం



**నేనే స్వయంగా జిల్లాల్లో పర్యటిస్తా**

**తొలుత కాకినాడ, విశాఖలో తిరుగుతా**

**భూదందా బాధితులతో మాట్లాడతా**

**అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష**

వివరాలు 2లో

**ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర**

**ఒక్కో నెల ఒక్కో థీమ్**

**ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్**



# 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వఛ్ే ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వఛ్ే ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వరా?ంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వఛ్ే ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం సూార్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల

# వక్ఫ్ సవరణలపై ప్రతిపక్షాల అసత్య ప్రచారం



దేశంలోని 97% మంది పేద ముస్లింల సొమ్ము కేవలం మూడు శాతం మంది ధనిక ముస్లింలు దోచేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరవింద్ మీనన్ అన్నారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వక్ొేబిల్లు సవరణ కేంద్రం ఎందుకు చేసిందో వివరించారు. దేశంలోని ముస్లింలకు బీజేపీ ద్రోహం చేసిందంటూ ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించిన వర్క్ షాపులో వక్ొేచట్టం

# ముదిరాజుల హక్కుల కోసం పాదయాత్ర ..

**మేడారం వనదేవతల నుండి ప్రారంభం..**
**తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్**

ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 18 (నంది పత్రిక) ముదిరాజ్ లను బి సి- డి నుండి బీసీ-ఏ కి మార్చే వరకు, ముదిరాజ్ హక్కుల సాధన కోసం, ముదిరాజుల ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం శుక్రవారం తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు యువరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల నుండి పాదయాత్ర ప్రారంభించారు. మొదట సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవత లకు దర్శిస్తున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు ఆదివాసి సంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వనదేవత లకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. ములుగు జిల్లా ముదిరాజ్ సమాజ్ సంఘం నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందరరేగా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులను రాజ్యాధికారంలో వాటా భాగస్వామ్యం సాధించడం కోసం, అలాగే ముదిరాజ్ కులస్తులను బిసి- డి, నుండి బిసి- ఏ లోకి మార్చడం కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరానికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించాల్సిందిగా కోరారు. మత్స్యకారుల అభివృద్ధికి వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేసి 70% సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన చేనేత, గీతా కార్మికులకు ఇచ్చినట్లుగానే, ముదిరాజ్ మత్స్యకారులకు కూడా ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. విద్యలో వెనుకబడిన కారణంగా ముదిరాజుల కోసం ప్రభుత్వం ప్రత్యేక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించి శాసనమండలిలో మూడు స్థానాలు రాజ్యసభలో ఒక స్థానం పది కార్పొరేషన్లు ముదిరాజ్ చైర్మన్ లకు నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు



పులిగుజ్జు వెంకన్న, ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీకాంత్ పెద్దయాకాయ ఉప్పలయ్య సంపత్ 150 మంది ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ సూార్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం..

**భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం!**
**బిఆర్ఎస్ నాయకులతో కలిసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ**
**ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం**
**బడే నాగ జ్యోతి**
**ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్**

ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 18( నంది పత్రిక) శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి లిమాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడ్డె నాగజ్యోతి హాజరు కావడం జరిగింది.



**ఈ సందరరేగా మాట్లాడుతూ** బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందరరేగా ఓరుగల్లులో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభకు ములుగు నియోజకవర్గం నుండి ప్రజలు,కార్యకర్తలు, నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, భారీగా తరలిరావాలని బడే నాగజ్యోతి గారు తెలిపారు, ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే సభలు నిర్వహించిన సత్తా బిఆర్ఎస్ పార్టీ ఉన్నదని తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని వారికి భరోసాగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, బిసి సెల్ అధ్యక్షులు రాసమల్ల సురేందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్, మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శీను, ములుగు టౌన్ అధ్యక్షుడు చెన్న విజయ్, వేల్పుల సత్యం, ముడతనపల్లి మోహన్, వాంకుడోత్ రాందాస్, గండి కుమార్, గొర్రె సమ్మయ్య, ఆదిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# పెద్దవారు చిన్నవారికి నమస్కారం చేయరాదు.

మంత్రాలయం ఏప్రిల్18 (నందిదినపత్రిక ప్రతినిధి) అమ్మాయి పెళ్లి అంట ఎలాగైనా మిమ్మల్ని కలవాలంటున్నారు. ఇదిగో ఇవి అతని వివరాలు. అంటూ ఆ ఫైల్ ని మంత్రి గారి టేబుల్ పైన పెట్టి వెళ్ళిపోయేడు సెక్రటరీ. కాసేపు ఫైల్ ని క్షుణ?ంగా పరిశీలించిన తరువాత మాస్టర్ గారిని లోపలికి పంపించ వలసిందిగా ఫోన్ చేసి సెక్రటరీకి చెప్పారు మంత్రిగారు. రండి కూచోండి. మీవివరాలన్నీ చూసాను. అంటూ మాస్టర్ గారిని సాదరంగా ఆహ్వానించారు మంత్రివర్యులు. ఈభూమి విషయమై కొన్ని అడ్డంకులు ఉన్న మాట వాస్తవమయినా, మీకేసు జెన్యూన్ కాబట్టి తప్పకుండా సహాయం చేస్తాను. మరేమీ ఫర్లేదు. మీరు నిశ్చింతగా ఉండొచ్చు, అంటూ ఫైల్ మీద సంతకాలు పెట్టి, సెక్రటరీని పిలిచి, త్వరగా క్లియర్ చెయ్యమంటూ ఆదేశాలు జారీ చేసారు మంత్రిగారు. మాస్టారు ఉప్పొంగిపోయేరు. గత మూడు నెలలనించీ తిరుగుతున్నా పని కాలేదు. మీ దయ వలన ఇప్పుడు పూర్తయ్యింది. అంటూ క ృత్షతా పూర్వకంగా నమస్కరించబోయేరు మాస్టర్ గారు.అయ్యో మీరు పెద్దవారు. మీరు నమస్కరించరాదు. మీ బోటి వారికి సేవ చెయ్యడమే మా లక్ష్యం!" అంటూ మాస్టర్ గారిని వారించారు మంత్రి గారు. క ృత్షతా పూర్వకంగా ఆశీర్వదించి వెనుదిరిగి తలుపు తీసుకుంటూ వెళ్లబోయారు తెలుగు మాస్టారు.చేతన్, చేన్, తోడన్, తోన్ చేతనైన చేయూత నందించి తోడుగా నిలవడం. త ృతీయా విభక్తి కొకున్ కై ప్రజల కొరకు, ప్రజల కోసం పోరాడటం చతుర్థీ విభక్తి వలనన్, కంటెన్, పట్టి. ప్రజల వలన ఎన్నుకోబడిన నేను, వాళ్ళ కంటే గొప్పవాడినేమీ కాను, పట్టి పీడిస్తున్న సమస్యలను పరిష్కరించటమే పంచమీ విభక్తి కిన్, కున్, యొక్క , లోన్, లోపల వ్యవస్థ లోపల వున్న కలుపు మొక్కల్ని ఏరి పారేసి, సంఘం యొక్క మేలు కోరడమే. షష్టీ విభక్తి. అందున్, నన్. అందుకు కట్టుబడి వుంటాను, ఆవిధంగా నన్ను నేను మలుచు కుంటాను. సప్తమీ విభక్తి. ఇదే మాకు మాగురుదేవులు నేర్పిన పాఠం.అందుకే మా తెలుగు మాస్టారంటే మాకు అమితమైన భక్తి. ఆయన నేర్పిన క్రమశిక్షణే మాకు యెనలేని శక్తి అమాంతం వెనక్కి తిరిగి చూసిన తెలుగు మాస్టారి కళ్ళు నీటి కుండల్లావున్నాయి. అవును మాస్టారు నేనే చిన్నప్పటి మీ శీనుగాణి? అన్నాడు మంత్రి శీనయ్య.

నీటి పొరలు కప్పేయడం వలన ఏమో, ఒకరికొకరు మసక, మసకగా కనపడుతున్నారు. తన శిష్యుడి ఉన్నతి చూసి మురిసిపోయేరు మాస్టారు. గట్టిగా కౌగిలించుకున్నారు.

కాలేజీ చదువులు చదువుతున్నప్పుడు ఒక్కొక్కటిగా జీవితం పాఠాలను నేర్పసాగింది మాస్టారు. అప్పుడు తెలిసి వచ్చింది మీరు క్రమశిక్షణపై ఎందుకు అంత శ్రద్ధ వహించేవారో, మమ్మల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎంత కష్టపడేవారో. ఆనాడు మీరు నేర్పిన పాఠాలను నెమరు వేసుకుంటూ. నాబతుకు చిత్రాన్నేమార్చుకున్నాను. ప్రజాసేవ చేస్తూ దేశానికి ఎంతో కొంత ఎళీళీణం తీర్చుకోవాలని అకున్నా చూస్తున్నారుగా. ఇపుడిలా మీరేమీ అనుకోక పోతే అమ్మాయి పెళ్లి కి నాకు చేతనైనంత సహాయం చేసి, మీకు గురుదక్షిణగా చెల్లించుకుంటా. ఆ భూమిని మాత్రం అమ్ముకోవద్దు. మీజీవిత భద్రత కోసం మీదగ్గరే అట్టే పెట్టుకోండి. ఇది నావిన్నపం కాదనకండి. అంటూ అభ్యర్థించాడు మంత్రి శీనయ్య ఉరఫ్ శీను. గురుభక్తిని కాదనలేక పోయారు తెలుగు మాస్టారు. తన శిష్యుడు అంత ఎత్తుకి ఎదిగినందుకు సంబర పడిపోయారు. సార్ మీ మొబైల్ అందుబాటులో లేనట్టుంది. మేడం గారు ఫోన్ చేసేరు. మీ చిన్నబ్బాయి స్కూల్ లో ఉసిరి చెట్టెక్కి కాయలు కోయబోతూ కింద పడ్డాడంట. మరేమి ఫరవాలేదు అతను బాగున్నాడు అని ప్రిన్సిపాల్ గారు ఫోన్ చేసి చెప్పారంట అంటూ మధ్యలో డిస్టర్బ్ చేసినందుకు క్షమాపణలు చెప్తూవచ్చి చెప్పాడు సెక్రటరీ. మరేమీ ఫర్వాలేదు ప్రిన్సిపాల్ గారిని వాడికి ఇంకో నాలుగు తగిలించమను. మరీ బుద్ధి లేకుండా తయారౌతున్నాడు ఈ మధ్య అంటూ తెలుగు మాస్టర్ గారి ముఖం లోకి చూసారు సదరు మంత్రి గారు.

ఆఇద్దరూ అంతలా పకపకా ఎందుకు నవ్వుతున్నారో ఓపట్టాన అర్థం కాలేదు సెక్రటరీ కి.

## నిజాయతి గుర్తించిన వ్యాపారి

మంత్రాలయం ఏప్రిల్18 పల్లె వెలుగు (ప్రతినిధి) ఒకానొక పట్టణంలో ఒక వ్యాపారి ఉండేవాడు. ఒకరోజు వ్యాపారి దగ్గరికి అతడి గురువు వచ్చాడు. గురూజీ! నా వ్యాపారం వ ృద్ధి చెందాలని దీవించండని అభ్యర్థించాడు వ్యాపారి. దేవుడు నీవ్యాపారంలో వ ృద్ధివికాసాలు ప్రసాదించుగాక కానీ, నువ్వు ధాన్యాన్ని తూచేటప్పుడు నిజాయతీగా వ్యవహరించు అని సూచించాడు గురువు. ఎప్పుడూ తూకంలో మోసం చేసే ఆ వ్యాపారి గురువుగారి ఉపదేశంతో తన వైఖరిని మార్చుకున్నాడు. న్యాయంగా తూచడం మొదలుపెట్టాడు. అనతి కాలంలోనే అతని వ్యాపారం వ ృద్ధి చెందింది. ధాన్యాన్ని తూచడానికి బంగారంతో తూనిక రాళ్లను చేయించాడు. దీంతో ఎక్కడెక్కడివారో వచ్చి ఆతూనిక రాళ్లను చూసి ఆశ్చర్యపోతూ ఉండేవారు. ఒకరోజు అతడు ఆ తూనిక రాళ్లను తీసుకొని తన గురువు దగ్గరికి వెళ్లాడు. గురువు గారూ! మీ ఆశీర్వాదంతో నావ్యాపారం చాలా బాగుంది. బంగారు తూనికరాళ్లతో ధాన్యాన్ని తూచేంత వ ృద్ధి సాధించాను అన్నాడు వ్యాపారి. ఆ బంగారపు తూనికరాళ్లను తీసుకెళ్లి ఏటిలో పడవేయ్ అని గురువు ఆజ్ఞాపించాడు. గురువాజ్ఞ మేరకు బంగారం విలువ గురించి కూడా ఆలోచించ కుండా వాటిని ఏరులో పడవేసి ఇంటికిచేరుకున్నాడు. ఈసంఘటన జరిగిన మూడు రోజుల తర్వాత కొందరు రైతులు తమ ధాన్యాన్ని అమ్మడం కోసం పట్టణానికి వస్తున్నారు. రైతులు ఏరు దాటుతుండగా బంగారు తూకంరాళ్లు వారికి దొరికాయి. వాటిని చూడగానే. ఇవి ఫలానా వ్యాపారివి అని గుర్తించారు. అతడి మంచితనం తెలిసిన రైతులు. అలాంటి ఉత్తముడి సొమ్ము తీసుకోవడం భావ్యం కాదనుకున్నారు. తూకం రాళ్లను తీసుకెళ్లి ఆవ్యాపారికి ఇచ్చేశారు. మళ్లీ తన దగ్గరికి చేరిన తూకంరాళ్లను



గురువు దగ్గరికి తీసుకెళ్లాడు వ్యాపారి. నేను వీటిని ఏరులో పారేశాను. మళ్లీ నా దగ్గరికి వచ్చాయి గురువు గారూ అని విన్నవించుకున్నాడు. నీవు ఎప్పుడైతే తూకంలో మోసం చేయడం మానేశావ దైవం నీసంపదలో వ ృద్ధిని ప్రసాదించాడు. నిజాయతీగా సంపాదించావు కనుకనే నీసొమ్ము మళ్లీ నీ దగ్గరికి చేరిందన్నాడు గురువు.



## శారీరక ప్రయోజనాలు

మంత్రాలయం ఏప్రిల్ 18 పల్లె వెలుగు (ప్రతినిధి) ఎనిమిది ఆకారంలో నడవడం వల్ల సాధారణ నడక కంటే ఎక్కువ కేలరీలు కాలతాయి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.క్రమం తప్పకుండా ఎనిమిది ఆకారంలో నడవడం వల్ల గుండె కండరాలు బలపడతాయి.వ్యాయామం పెరుగుతుంది. ఎనిమిది ఆకారంలో నడవడం వలన చేతులు, కాళ్ళు మరియు కోర్ కండరాలకు వ్యాయామం లభిస్తుంది. జాయింట్ల నొప్పిని తగ్గిస్తుంది.ఎనిమిది ఆకారంలో నడవడం వల్ల మోకాళ్ళు మరియు కీళ్ళపై ఒత్తిడి తగ్గుతుంది, శక్తిని పెంచుతుంది. క్రమం తప్పకుండా ఎనిమిది ఆకారంలో నడవడం వల్ల శక్తి స్థాయిలు పెరుగుతాయి

సమతుల్యత మరియు సమన్వయాన్ని మెరుగు పరుస్తుంది. ఎనిమిది ఆకారంలో నడవడం వల్ల మెదడు మరియు శరీరం మధ్య సమన్వయం మెరుగుపడుతుంది.

మానసిక స్థితిని మెరుగు పరుస్తుంది. ఎనిమిది ఆకారంలో నడవడం వల్ల ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశ లక్షణాలు తగ్గుతాయి. నిద్ర నాణ్యతను మెరుగు పరుస్తుంది. క్రమం తప్పకుండా ఎనిమిది ఆకారంలో నడవడం వల్ల నిద్రలోకి జారుకోవడం సులభమవుతుంది ఎనిమిది ఆకారంలో ఎలా నడవాలి ? ఖాళీ ప్రదేశంలో రెండు చిన్న వ ృత్తాలను ఎనిమిది ఆకారంలో ఉంచండి. ఒక వ ృత్తం చుట్టూ కుడివైపు నడవండి. రెండవ వ ృత్తం వద్దకు వచ్చినప్పుడు, ఎడమవైపు నడవండి. మొదటి వ ృత్తం వద్దకు వచ్చినప్పుడు, దిశను మళ్లీ మార్చండి మరియు కుడివైపు నడవండి. 30 నిమిషాలు లేదా అలసిపోయే వరకు ఇలా కొనసాగించండి. చేతులను సహజంగా ఊపుతూ, వేగాన్ని సౌకర్యవంతంగా ఉంచుకోండి. 10-15 నిమిషాల పాటు ప్రారంభించండి క్రమంగా 30 నిముషాల వరకు సమయాన్ని పెంచుకోవచ్చు.

## ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరద ృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్క ృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్క ృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు క ృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# వైసీపీ డైవర్షన్ రాజకీయం

తమ అవినీతి బాగోతాలు బయటకు వస్తున్నాయని గ్రహించి ప్రజల ద ృష్టిని మళ్లించడానికి టీటీడీ గోశాలను రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కాగా, ప్రశాంతంగా ఉన్న తిరుమలలో అలజడులు స ృష్టించేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహ యాదవ్ విమర్శించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఏకవచనంతో సంబోధించిన రోజా వెంటనే యాదవ సామాజికవర్గానికి క్షమాపణ చెప్పాలని నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు.

## చివరి రక్తపు బొట్టు వరకు బీసీల కోసమే

తీన్మార్ మల్లన్న, అతిథులుగా బీసీ జన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్, విశ్రా ంత డీఈవో ప్రొఫెసర్ శివార్చక విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయ న మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రం మొత్తం ప ంచాయతీ మొదలైందని, అగ్రకుల నాయకుల గోత్రం, పుట్టు పూర్వోత్తరాలతో సహా తాను బయటపెట్టానన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు అమలు చేసే వరకు ఉద్యోగాలకు నోటి ఫికేషన్లు వేయొద్దని, కాదని ఉద్యోగాల భర్తీకి పోతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుర్చీ వచ్చే ఎన్నికల దాకా ఉండదని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డికి పరిపాలనా అనుభవం లేద ని, కేవలం మోసం, దగా, వంచనలో అనుభవం ఉందని విమర్శించారు. సీఎంకు ఉన్న లలితకళలను ఉపయోగించి తప్పుడు కులగణనతో బీసీలను తక్కువగా చూపించారని ఆరో పించారు. బీసీలంటే తక్కువ కాదని, బీసీలం టే బిగ్గెస్ట్ క్లాస్ అన్నారు. బీసీ కులాలన్నీ ఒక్క టై మన కుర్చీలను మనం తీసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫె సర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ బీసీ డిక్లరే షన్‌ను ప్రవేశపెట్టారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్ల న్న చేతుల మీదుగా బీసీ రచ్చబండ పోస్టర్ ను ఆవిష్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుంకర రమాదేవి రాసిన భారత రాజ్యాంగ పుస్తకాలను విద్యార్థినులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సుదగాని హరిశంకర్‌గౌడ్, రాష్ట్ర స మన్వయకర్త వట్టె జానయ్యయాదవ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు బైకని శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్, బహుజన టీచర్స్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడు చీర్ల భాస్కర్, బీసీ సం క్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్, గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందంగౌడ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధా న కార్యదర్శి కోళ్ల శివ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచందర్, అసెంబ్లీ ఇన్‌చార్జి కొ త్తపల్లి కుమార్, డీటీయూ జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి నిరంజన్, మత్స్యశాఖ జిల్లా అధ్య క్షుడు వాకిటి ఆంజనేయులు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు ఓర్సు బంగారయ్య, తీన్మార్ మల్లన్న టీం పరశురాం, శివ పాల్గొన్నారు

## వక్ఫ్ సవరణలపై ప్రతిపక్షాల అసత్య ప్రచారం

గురించి పార్టీ శ్రేణులకు వివరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ... 'ధార్మిక వ్యవస్థ అయిన వక్ఫ్‌తో కేంద్రానికి ఎలాంటి సంబంధం లేదు. బిల్లుకు సవరణలు చేస్తే విపక్షాలకు వచ్చిన నష్టమేంటి? బీజేపీ అధికారంలో లేనప్పుడు నేషనల్ హెరాల్డ్ కేసు నమోదయింది. ఆ కేసులో బెయిలుపై ఉన్న సోనియా, రాహుల్ బీజేపీపై బురద జల్లడం విడ్డూరంగా ఉంది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌లో వాటాలను యంగ్ ఇండియా తీసుకుంది. అందులో 76 శాతం వాటాదారులు సోనియా, రాహుల్. ఇదే విషయాన్ని ఈడీ చార్జిషీట్‌లో తెలిపింది' అన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నేతలు షేక్ బాజీ, వల్లూరు జయప్రకాశ్ నారాయణ, పాతూరి నాగభూషణం, సయ్యద్ బాషా పాల్గొన్నారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద స ృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వఛ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్" అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వరా?oధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# భూకబ్జాలను సహించం

కష్టపడి సంపాదించుకున్న చిన్నపాటి జాగాలను, వారసత్వం గా వచ్చిన భూములను కాపాడుకోవడానికి సామాన్యులు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. భూకబ్జాలను సహించబోమన్న ఆయన, దీనిపై నేరుగా బాధితులతో మాట్లాడేందుకు జిల్లాల్లో పర్యటించనున్నట్టు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో అధికారులతో ఈ సమస్యపై టెలీకానారేన్స్ ద్వారా పవన్ కల్యాణ్ సమీక్షించారు. కొద్ది రోజులుగా భూకబ్జాలు, తప్పుడు రెవెన్యూ రికార్డుల సమస్యతో బాధపడుతున్న వారినుంచి అభ్యర్థనలు అందుతున్నాయన్నారు. విశాఖ, కాకినాడ, తిరుపతి, కడప ప్రాంతాల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, అందువల్ల తొలుత కాకినాడ, విశాఖలో పర్యటిస్తానని తెలిపారు. "గత ప్రభుత్వంలో కాకినాడ జిల్లా పరిధిలో ఓ వైసీపీ నాయకుడు, ఆయన అనుచరులు బ్రాహ్మణుల ఆస్తులు లాగేసుకున్నారు. సత్రం భూములు, దేవదాయ, ధర్మాదాయ ఆస్తులను కబ్జా చేశారు. కాకినాడలో వ్యాపారుల భవనాలను తీసుకునేందుకు బెదిరింపులకు దిగారు. తిరుపతిలోనూ మఠం భూములను ఆక్రమించి గేట్లు పెట్టారు. విశాఖనగర శివార్లు, పారిశ్రామికంగా విస్తరించిన ప్రాంతాల్లోని భూముల విషయంలో నాడు వివాదాలు స ృష్టించారు. వీటన్నింటిపైనా నాకు ఫిర్యాదులు అందుతున్నాయి" అని చెప్పారు. ప్రజల ఆస్తులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలనీ, భూదందాలు, అక్రమాలు చేసే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందనే సంకేతం పంపాలని పవన్ ఆదేశించారు. "నేనే స్వయంగా జిల్లా కేంద్రాలకు వెళ్లి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల సమక్షంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తా. వారి బాధలు తెలుసుకొని, భరోసా ఇస్తా. ఒకవేళ కూటమి నేతలు భూఆక్రమణలకు పాల్పడినట్టు తేలినా ఉపేక్షించం" అని స్పష్టం చేశారు.

## కాటాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 18( పల్లె వెలుగు తాడ్వాయి మండలంలోని కాటాపూర్ లో వెంకటేశ్వర రైతు మిత్ర పొదుపు అండ్ మార్కెటింగ్ సంఘం(మ్యాక్స్) ఆధ్వర్యంలో రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం శుక్రవారం ప్రారంభించారు.



ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రబీ లో పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్మకుండా ప్రభుత్వ నిర?యించిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. గ్రేడ్ "ఏ " రకం ధాన్యానికి రూ. 2,320, కామన్ రకానికి 2300 ధర నిర?యించినట్లు తెలిపారు. రైతులు (దీన్ని) కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పోలేబోయిన క ృష?, యాప మోహన్ రావు, రైతులు మేడిశెట్టి ఆనందం, నర్సాపూర్ (పిఏ), పంబపూర్, కాటాపూర్ రైతులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు కాంగ్రెస్ తోనే సాధ్యం

**మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ (సమన్వయకర్త**

**పులివెందుల పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 18** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అత్యంత వెనుకబడినటువంటి రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి కడప జిల్లా లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణము ఏర్పాటు అనే అంశము ఒకటి. ఇందుకు ప్రధాన కారణము 2004 – 2009 మధ్యలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్ ను కడప జిల్లాలోని జమ్మలమడుగు ప్రాంతంలో ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేసినారు, అందుకు అనుగుణంగా శంకుస్థాపన కార్యక్రమాలను కూడా నిర్వహించినారు. కాలక్రమంలో బ్రాహ్మణి యాజమాన్యం ఆర్థికపరమైనటువంటి కేసులలో ఉండటం వలన బ్రాహ్మణి ఉక్కు కర్మాగారం నిలబడిపోయినది. తరువాత రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వము కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆధీనంలో గాని లేదా ప్రభుత్వ ప్రైవేటు సంయుక్త రంగంలో గానీ ఏర్పాటు చేయుటకు తగు హామీని కల్పించినది, దురదృష్టవశాత్తు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకుండా బిజెపి, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడినది. 2014 నుంచి 2019 వరకు ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వము మొదటి అర్థ భాగము కేంద్రంలోని బిజెపితో కలిసి నడిచినది. దీనివలన కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణము ప్రధాన అంశముగా మారినది. తెలుగుదేశం వారు రాజకీయ అవసరాల రీత్యా ఎప్పుడైతే బిజెపి తో వేరుపడదలచుకున్నారో అప్పుడు తెలుగుదేశం వారు కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కూడా ప్రధానంగా విభేదిత అంశంలో చేర్చారు, దానికి అనుగుణంగా కడపలో అప్పటి తెలుగుదేశం పార్టీ రాజ్యసభ ఎంపీ అయినటువంటి శ్రీ సీఎం రమేష్ గారు కడప జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయం నందు బిజెపి సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు తదనంతరం రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా ఉన్నటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నిరాహార దీక్ష విరమణ చేయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తాము అని చెప్పేసి వాగ్దానం చేశారు అందుకు అనుగుణంగా కడప జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో శిలాఫలకం కూడా చేశారు. తరువాత కొద్ది కాలానికి అనగా సార్వత్రిక ఎలక్షన్ల ముందు జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత కొద్ది కాలానికే రాష్ట్రంలో ప్రభుత్వము తెలుగుదేశం నుంచి వైకాపా చేతికి మారినది. వైకాపా ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి ప్రభుత్వము అత్యంత త్వరితంగా అనగా ఆరు మాసాల లోపలనే అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం జమ్మలమడుగు ప్రాంతంలోనే మరొకచోట శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి ప్రసంగిస్తూ ఇది ఎలక్షన్ల ముందు ప్రజలను మభ్య పెట్టే దానికి కాకుండా ఎలక్షన్ల తర్వాత అత్యంత త్వరితంగా ఈ ప్రాంతం మీద ప్రేమ కొద్ది ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం చేస్తున్నటువంటి శంకుస్థాపన అని చెప్పి పేర్కొన్నారు కానీ వాస్తవానికి నాలుగున్నర సంవత్సరాల సమయంలో ఏమాత్రమేగాని ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పనులు ముందుకు జరగలేదు ఉన్న పుణ్యకాలం కాస్తా ప్రైవేట్ సంస్థలతో ఒప్పందాలకు ఇతరత్రా కార్యక్రమాలతోనే కాలం గడిపారు ఆచరణలో మాత్రం విఫలం చెందారు విచిత్రం ఏమంటే ఏ ఎలక్షన్లు వస్తున్నా కడప ప్రాంతంలో ప్రధానంగా వచ్చే అంశం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఎవరైతే నిరాహార దీక్ష ఎవరి పైన అయితే చేశారో వారితోనే కలిసిపోయి శ్రీ సీఎం రమేష్ గారు 2024వ సంవత్సరంలో జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికలలో బిజెపి, టిడిపి, జనసేన కూటమి తరఫున బిజెపి అభ్యర్థిగా అనకాపల్లి పార్లమెంటరీ స్థానం నుంచి పోటీ చేసి లోక్ సభ సభ్యుడు అయ్యారు. ఎక్కడైతే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పలుదపాలుగా శంకుస్థాపనలు జరిగాయో ఆ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి జయకేతనం ఎగురవేసినది. శ్రీ సీఎం రమేష్ గారు కడప ప్రాంతం లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జరగాలని నిరాహార దీక్ష నిర్వహించారో ఆ ప్రాంతంలో కాకుండా ప్రస్తుతము పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైనటువంటి అనకాపల్లి ప్రాంతంలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో మెస్సర్స్ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కానున్నట్లు మంత్రి శ్రీ పార్థసారథి గారు తెలిపారు. మరియు శ్రీ పార్థసారథి గారు మాట్లాడుతూ ఇది రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో నిర్మాణం జరుగుతుందన్నారు. మొదటిదశలో రూ.55,964 కోట్ల పెట్టుబడి, రెండో దశలో రూ.80వేల కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు జరుగుతాయని అన్నారు. వీటి ద్వారా 55 వేల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. అంటే ఇది కడపకు రావలసినటువంటి స్టీల్ ప్లాంటును అనకాపల్లి ప్రాంతానికి అన్యాయంగాను అక్రమంగాను తరలించినట్లు కాదా? ఇది రాయలసీమ ప్రజలకు జరుగుతున్నటువంటి తీరని ద్రోహం కాదా? రాయలసీమ ప్రాంత ప్రజలు అభిమానం చంపుకొని ఎవరు ఉద్యమానికి ఉద్యమిస్తే వారి వెనక నడిచి మోసపోవడం కాదా? శ్రీ సీఎం రమేష్ గారు కడప జిల్లా బిడ్డ అయి ఉండి కూడా రాజకీయ మరియు వ్యాపార ప్రయోజనాల కొరకు ఈ కడప ప్రాంత ప్రజల యొక్క ఆశలను ఆశయాలను అవకాశాలను తుంగలో తొక్కారు! ఈ రకంగా శ్రీ సీఎం రమేష్ గారు కడప జిల్లాలో కనీసం అడుగుపెట్టే అర్హత కూడా కోల్పోయారు. ఇట్లాంటి అవకాశవాదులందరినీ బిజెపి ప్రభుత్వము పావులుగా వాడుకుంటూ రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నది. రాయలసీమ ప్రాంతానికి న్యాయం జరగవలెను అంటే కేంద్రంలోనూ మరియు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడవలసినటువంటి ఆవశ్యకత ఎంతైనా ఉన్నది కేంద్రంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రత్యేక హోదా ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో ఉపయోగం ఉంటుంది అలాగే వెనకబడినటువంటి రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులను కేటాయించి అభివృద్ధికి ఊతమిస్తుంది. ఇంకా ఈ రాష్ట్ర ప్రజలు తెదేపా, వైకాపా అంటూ నిట్ట నిలువునా రెండు వర్గాలుగా చీలిపోయి ఉన్నారు, తప్పితే ఈ రాష్ట్రానికి ఎవరి వలన ఉపయోగముంటుంది అనే విషయం తెలిసి ఉన్నప్పటికీ కూడా వివేకము విచక్షణా లేకుండా ఒక రకమైనటువంటి సామాజిక రుగ్మతతో బాధపడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో నిలుస్తున్నారు. ఇందులో ముఖ్యంగా రాయలసీమ ప్రజలు గుర్తించాల్సిన అంశం చాలా ఎక్కువగా ఉంది రాష్ట్ర కేంద్రాలలో ఏ ప్రభుత్వం వచ్చిన కోస్తాంధ్ర ప్రాంతాలలో అభివృద్ధి మాత్రం నిలకడగా కొనసాగుతూనే ఉంటుంది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే వెనకబడినటువంటి రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది ప్రజలారా విజ్ఞతతో ఆలోచించండి వివేకంతో ప్రవర్తించండి కాంగ్రెస్ పార్టీని ఆదరించండి కులాల గాను, మతాల గాను, వర్గాలుగాను, పార్టీలవారిగాను విడిపోకుండా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీని ఒక్కసారి ఆదరించి అవకాశం కల్పించండి అభివృద్ధికి మీకు మీరే బాటలు వేసుకోండి.



# నూతన శివాలయానికి భూమి పూజ.



**కడప పల్లె వెలుగు** కలసపాడు మండల పరిధిలోని తెల్లపాడు గ్రామంలో దాతల సహకారంతో నూతన శివాలయం నిర్మించడానికి భూమి పూజ నిర్వహించినట్లు దాతలు తెలిపారు. స్థల దాతలు గూడపు రెడ్డి రామిరెడ్డి భార్య కీర్తిశేషులు పుల్లమ్మ వారి కుమారులు కీర్తిశేషులు గూడపు రెడ్డి రఘురామిరెడ్డి, వారి భార్య లక్ష్మీదేవి, రామ్మోహన్ రెడ్డి వారి భార్య రమణమ్మ, రాజశేఖర్ రెడ్డి వారి భార్య లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు గూడపు రెడ్డి రమణారెడ్డి లక్ష్మీ రేణుక దంపతుల చేతులు మీదుగా నూతన శివాలయానికి భూమి పూజ నిర్వహించినట్లు కలసపాడు అర్చకులు రమణయ్య స్వామి తెలిపారు. ఈ ఒక్క శివాలయం నిర్మాణానికి స్థల దాతలు గూడపు రెడ్డి ఫ్యామిలీ 30 సెంట్లు ఉచితంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తెల్లపాడు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం టిడిపిలోనే సాధ్యం

**బైచిగేరి టిడిపి సీనియర్ నాయకులు బోయ రాముడు**



**ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 18 పల్లె వెలుగు :** రాష్ట్రంలో ఉన్న బీసీలకు తెలుగుదేశం పార్టీలోనే సముచిత స్థానం ఉందని బైచికేరి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు బోయ రాముడు అన్నారు. శుక్రవారం ఉదయం టిడిపి సభ్యత కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నాయకులకు ఆయన సభ్యత కార్డులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు, ఆదోని అభివృద్ధి చెందాలంటే మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తోనే సాధ్యమని ఆయన అన్నారు. రాబోయే కాలంలో కూటమిలో భాగంగా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త లక్ష్మన్న,బెస్త ఓంకార్, బోయ వీరేష్, వడ్డే హనుమంతు, బోయ అంజి ,బోయ రాజ్ కుమార్, బెస్త నాగరాజ్,చాకలి దాస్తగిరి, పాల్గొనడం జరిగింది.

# శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో 2025-2028 కొనసాగే నూతన కమిటీ సభ్యులు ఎన్నిక



**పల్లె వెలుగు చాగలమర్రి న్యూస్** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ భారతీ విద్యామందిరం పాఠశాల 2025 -2028 వరకు కొనసాగే నూతన కమిటీ సభ్యులుగా ప్రబంధకారిణి ఆమోదించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులుగా యం.సత్యనారాయణ , ఉపాధ్యక్షుడిగా మేడా ప్రభాకర్ , కార్యదర్శిగా రాచమడుగు చెంచు సుబ్బారావు గుప్త , కోశాధికారి సుంకు రాజేష్ , సభ్యులు కృష?ం లోకేష్ కుమార్ , ఆధవేణి సుబ్బారావు , గుద్దేటి శంకర్ రెడ్డి , తొమ్మంద్రు నాగేంద్ర కుమార్ , సలహా సమితి సభ్యులుగా గద్దం ఆదిశేషా రెడ్డి , వందవాసి మల్లిఖార్జున గుప్తా , వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , బొడ్డు విజయ భాస్కర్ రెడ్డి , యల్లంపల్లె వెంకటలక్ష్మీ , సుంకు సునీత , చిలమకూరీ చంద్రకళ , విద్వత్ సమితి సభ్యులు పోసా కృష?మూర్తి , నల్లంశెట్టి శేషాద్రి , చిలావత్ బాలు నాయక్ , కేతు ప్రదీప్ కుమార్ గార్లను ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల కు తమ వంతు కృషి చేస్తామని విద్యాభివృద్ధికి తోడ్పడి మరింత అభివృధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానచార్యులు ప్రసాద్ , కాంతారావు , మాతాజీలు , విద్యార్థులు ,పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో రేషన్ బియ్యం లారీ...?

**- రేషన్ బియ్యం కు పాలిష్ చేసి ఇతర ప్రాంతాలకు**

**- ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన బియ్యం అంటూ బుకాయింపు**

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 18** ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు ఓ రేషన్ బియ్యం లారీని పట్టుకుని స్టేషన్ వద్ద ఉంచారు. గురువారం తెల్లవారు జామున , లేక అర్ధరాత్రి ఇలా లారీ జమ్మలమడుగు నుంచి మైదుకూరు వైపు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు... రేషన్ బియ్యం ను పాలిష్ చేసి కొందరు అక్రమార్కులు రాష్ట్రాలు దాటిస్తున్నారు. పట్టుకున్న లారీ కి సంబంధించి తమ వద్ద ప్రభుత్వం వద్ద రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు రికార్డులు ఉన్నాయన్న విషయం సదరు లారీ యజమాని చెప్పినట్లు తెలుస్తోంది... అయితే చాలా ప్రాంతాల్లో ఇలాగే రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న సమయంలో ఎప్పుడో ప్రభుత్వం వద్ద రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు ఉన్న బిల్లులను చూపి యదేఛగా రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న విషయం చాలా సందరాల్లో బహిర్గతమైంది... మైదుకూరు ప్రాంతంలో అయితే ఇలా జరగడం చాలా సందరాల్లో చూశాం... ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న కొందరు అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ల వద్దనే కిలో 17 రూపాయలకు కొనుగోలు చేసి వాటికి పాలిష్ చేసి ఇతర రాష్ట్రాలకు కిలో



25 రూపాయలకు పైగా విక్రయిస్తున్నట్లు చాలా సందరాల్లో పట్టుబడిన నిందితులు చెప్పారు... ప్రస్తుతం పట్టుకున్న రేషన్ బియ్యం విషయంలో కూడా అధికారులు అన్ని రికార్డులు పరిశీలించాల్సిన అవసరం ఉంది... మరి అధికారులు ఎలా లెక్కలు వేస్తారో వేచి చూడాల్సిందే...

# ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి..

**సిబ్బందికి అవగాహన కల్పించిన అధికారులు**

**దొర్నిపాడు, ఏప్రిల్ 18 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు తాసిల్దార్ కార్యాలయంలో గురువారం డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ (డి పి ఆర్) కార్యక్రమానికి సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఎంపీడీవో సావిత్రి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎంపీడీవో సావిత్రి ఇన్చార్జి ఈ,వో ,పి, ఆర్, డి నాగ అనసూయలుమాట్లాడుతూ అనుకోని ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. భారీ వర్షాలు, వరదలు, సునామీలు అగ్ని ప్రమాదాలు వంటి విపత్తులు జరిగినప్పుడు ప్రభుత్వ యంత్రాంగం అందరూ పాలుపంచుకొని వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలో అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వ్యవసాయంపై పడే ప్రభావాలను ఎలా ఎదుర్కోవాలి.. పంట నష్టాన్ని తగ్గించడానికి రైతులు ఏ విధమైన చర్యలు తీసుకోవాలన్న అంశంపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేషన్ సంబంధించి ఆరోగ్యశాఖ తరపున హెల్త్ ఎడ్యుకేటర్లు , వైద్య సిబ్బంది హాజరై గుండెపోటు మరణాలను తగ్గించేందుకు సిపిఆర్ ప్రోగ్రాం గురించి వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి, ఏ ఎస్ ఓ రామిరెడ్డి ఎం ఈ ఓ మనోహర్ రెడ్డి,డి,టిమాధవ,వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నంద్యాల టౌన్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**-అత్యవసరమైతే తప్ప అర్థరాత్రి వేళల్లో అనవసరంగా రోడ్ల పై తిరగకూడదని యువతకు హెచ్చరిక**

**-జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18 . పల్లె వెలుగు ):** నేర నివారణ శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రాష్ట్ర గౌరవ డిజిపి ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేసేందుకు గురువారం రాత్రి అన్ని ముఖ్యమైన రోడ్ల కూడళ్లలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. రాత్రి గస్తీ విధులలో భాగంగా పోలీసులు నిర్వహిస్తున్న పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధరరేగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కృషి చేయాలని, నైట్ బీట్ సిబ్బందికి మరియు చెకింగ్ అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి గస్తీలలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై కదలికలపై నిఘా ఉంచాలి. పోలీసు అదికారులు స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని తెలయజేశారు. నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టార్చిలైట్ మరియు లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలని,రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యక దృషి ఉంచి వారి వేలిముద్రలు తనిఖీ చెయ్యలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీ చెయ్యాలి. పట్టణ మరియు గ్రామ శివారు ప్రాంతాలలో గస్తీ



నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ,అసాంఘిక కార్యకలపాలను అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు. విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహానాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. కావున తెల్లవారుజామున ( 3 నుండి 5 గంటల మధ్య) జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు “స్టాప్ అండ్ వాష్” (వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునే) కార్యక్రమాన్ని కొనసాగించాలి. జిల్లాలోని రద్దీ , ప్రధానమైన , ముఖ్యమైన, సమస్యాత్మకమైన నేరాలు జరుగే ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘాను ఏర్పాటు చెయ్యాలి.

## ఐసీయూలో మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన ఈ నెల 6వ తేదీన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, ఎయిర్ హోస్టెస్‌గా పనిచేస్తున్న 46 ఏళ్ల మహిళ అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆమెను గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెను ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే, ఈ నెల 6వ తేదీన ఓ యువకుడు చికిత్స పొందుతున్న ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఐసీయూలో బెడ్‌పై చికిత్స పొందుతూ ఉండటం వల్ల ఆమె ఆ యువకుడిని ప్రతిఘటించలేకపోయింది. ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయిన తర్వాత ఆమె తన భర్తకు ఈ విషయం చెప్పింది. దీంతో ఆమెను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, ఆసుపత్రిలో జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించి ఫిర్యాదు చేసింది. ఐసీయూలో ఉన్న సమయంలో తనపై లైంగికదాడి జరిగిందని, తన అనారోగ్యం కారణంగా ఆ యువకుడిని ఆ సమయంలో అడ్డుకోలేకపోయానని బాధితురాలు తెలిపింది. ఆ సమయంలో ఇద్దరు నర్సులు కూడా అక్కడ ఉన్నారని, కానీ ఈ ఘోరాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆమె పేర్కొంది. దీంతో ఈ నెల 14న సదర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీస్ ఉన్నతాధికారులు ఈ కేసును తీవ్రంగా పరిగణించి, ఎనిమిది మందితో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశారు. సిట్ బృందం నిందితుడిని గుర్తించేందుకు ఆసుపత్రిలోని దాదాపు 800 సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించింది. అలాగే ఆసుపత్రి సిబ్బందిని విచారించింది.

# ఈ-వ్యర్థాల పునర్వినియోగమే మానవాళికి రక్ష








**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**52 వార్డుల్లో శనివారం ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాలు**

**కర్నూలు పల్లె వెలుగు.** సమాజంలో పర్యావరణానికి ఈ-వ్యర్థాలు తీవ్ర హాని చేస్తున్నాయని, వాటిని పునర్వినియోగించడమే మానవాళి మనుగడకి రక్ష అని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ పొట్టిశ్రీరాములు చిల్డ్రన్స్ పార్కులో పారిశుధ్య విభాగం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

ఈ సందఠరేగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వఛారేధ్ర - స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా రోజురోజుకు వినియోగం పెరుగుతూ, సమాజంలో ముంచెత్తుతున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల వ్యర్థాలను పూర్తిస్థాయిలో పునశ్శుద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ-వ్యర్థాలను భూమిపైన, నీటిలో పడేస్తుండటంతో పర్యావరణానికి, మానవాళికి హాని కలుగుతోందని, వీటిని దహనం చేయడం వల్ల కర్బన ఉద్గారాలు విడుదలై ప్రక ృతిపై, జనజీవనంపై దుష్ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. పాడైన టీవీలు, ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, మెమొరీ చిప్లను పారవేసినప్పుడు అందులోని భార లోహాలు వివిధ రసాయనాలను విడుదల చేస్తాయని, అవి భూగఠ జలాలను విషపూరితం చేస్తున్నాయని పేర్కొన్నారు. కలుషిత రసాయనాలను పీల్చేవారు, కాలుష్య జలాలను తాగినవారు క్యాన్సర్, మెదడు, నాడీ వ్యవస్థ, కాలేయం, మూత్రపిండాలు సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. దీనిని ద ృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ-వ్యర్థాలను సేకరించి, వాటిల్లో అవసరమైనవాటిని ఉత్పాదక, పునర్వినియోగం, పునరుత్పాదక రంగాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా శనివారం నగరంలో అన్ని వార్డుల్లో ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, నగర ప్రజలు తమ గ ృహాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందించాలని కోరారు. ఈ-వ్యర్థాల కేంద్రం కోసం స్థానిక సానిటేషన్ ఇంస్పెక్టర్ లేదా స్థానిక సచివాలయ శానిటేషన్ సెక్రటరీని సంప్రదించాలని కమిషనర్ కోరారు.

కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ ఈఈ పి.వి. కిషోర్ రెడ్డి, గ్రీన్ గ్లోబల్ రీసైక్లర్స్ ప్రతినిధులు పవన్,అలోక్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

**రేపు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ర్యాలీ** రాష్ట్ర ప్రభుత్వ స్వఛారేధ్ర - స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ శనివారం ఈ-వ్యర్థాల దుష్ప్రభావాలు, పునర్వినియోగం, వాటి సేకరణకు కౌంటర్లను ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నూతన కౌన్సిల్ హాల్లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఈ-చెక్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి నుండి అశోక్ నగర్ పంప్ హౌస్ వద్దనున్న 'త్రిబుల్ ఆర్' సెంటర్ వరకు ర్యాలీగా వెళ్తారు.

# కరివేనలో రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ్ల పోటీలు

**ఆత్మకూరు ఏప్రిల్ 18 పల్లె వెలుగు,** ఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామంలో ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ఈ నెల 21వ తేదీన రాష్ట్ర స్థాయి ఎడ్లబండ్ల పోటీలను నిర్వహిస్తున్నట్లు సిఎస్ఐ సంఘ పెద్దలు, యూత్ తెలిపారు. కరివేన గ్రామంలో డిపాల్ హై స్కూల్ సమీపంలో ఈ ఎడ్లబండ్ల పోటీలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. న్యూ కేటగిరి వ ృషభరాజముల బండలాగుడు పందెములలో మొదటి బహుమతి రూ.50,000 (దాత బరిగెల విజయ్ కుమార్), రెండవ బహుమతి రూ.40,000 (దాత బరిగెల జయన్న), మూడవ బహుమతి రూ.30,000 (దాత : తమడపల్లె ప్రకాశం), నాల్గవ బహుమతి రూ.20,000 (దాత: బరిగెల రమేష్), ఐదవ బహుమతి రూ.15,000 (దాత : మెట్ల అర్జున్), ఆరవ బహుమతి రూ.10,000(దాత : పుస్తెల జయన్న), ఏడవ బహుమతి రూ.5,000 (దాత : తమ్మడపల్లె కిరణ్) అందజేయనున్నారు. రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీల్లో మొత్తం రూ.1.70 లక్షలు బహుమతులకు కేటాయించడం హర్షణీయం. పందెములో గెలుపు, ఓటమిల తుది నిర?యము నిబంధన ప్రకారం కమిటీ తీసుకుంటుంది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలను పారదర్శకంగా నిర్వహించేందుకు సిఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో నిబంధనలు రూపొందించారు. 1. రథసారథులు 7గురు మాత్రమే ఉండాలి. 2.నాలుగు చెర్నాకోలాలు మాత్రమే వినియోగించాలి. 3. వ ృషభముల తోకలు పట్టరాదు, కామతో కొట్టరాదు. 4. ఎవరి సామాగ్రి వారే తెచ్చుకోవాలి. 5. ఎటువంటి అవాంతర సంఘటన జరిగిన అధిక సమయం ఇవ్వబడదు.6. పోటీల్లో పాల్గొనే ఒక్కొక్క జతకు 20 నిమిషాలు మాత్రమే సమయం ఇవ్వబడుతుంది. ఎద్దుల పందెంలో పాల్గొన దలచినవారు ఎంట్రీ ఫీజు రూ. 600/- 21-04-2025 తేది సోమవారం ఉదయం 8.00 గం.లలోపు చెల్లించి రశీదు పొందవలయును. ఉదయం 9.00 గం.లకు పోటీలు ప్రారంభమగునని సంఘ పెద్దలు తెలిపారు. ఎడ్లబండ్ల పోటీలపై ఆసక్తి కలిగిన ఎడ్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని



బహుమతులు దక్కించుకోగలరని కరివేన సిఎస్ఐ సంఘ పెద్దలు, యూత్ తెలియజేశారు. మరిన్నివి వరములకు 6281655869, 9100858335, 9703623537, 6305106057, 6301715773 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చును. ఈ పోటీలకు అనుమతులు ఇవ్వాలంటూ ఆత్మకూరు టౌన్ సిఐ రాము, డిఎస్పి రామాంజినాయక్ లను కరివేన సిఎస్ఐ సంఘ పెద్దలు యూత్ కలిసి విన్నవించారు.

## ఉపాధి కూలీల పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేసి, వడదెబ్బ నుండి కాపాడాలి,

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,**



**ఆత్మకూరు ఏప్రిల్ 18 పల్లె వెలుగు** ఉపాధి కూలీల పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేసి, వడదెబ్బ నుండి ఉపాధి కూలీలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా సహాయ కార్యదర్శి ఎం నరసింహ నాయక్, మండల నాయకురాలు నూర్జహన్ లు అన్నారు. శుక్రవారం మండలంలో ని ఇందిరేశ్వరం గ్రామంలో ఉపాధి పని ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం నరసింహ నాయక్, మండల నాయకురాలు నూర్జహన్ లు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో టెంటు లేక చుట్టుపక్కల ఉన్న చెట్ల కొమ్మలను నీడగా ఉపయోగించిన ద ృశ్యాలు ఇవి తక్షణమే ప్రభుత్వం వడదెబ్బ నుండి ఉపాధి కూలీలను కాపాడాలని, ప్రతి గ్రూపుకు టెంట్లు ఏర్పాటు చేసి ఉపాధి కూలీలను కాపాడాలన్నారు. తొమ్మిది వారాల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారం, వారము కొలతలు కొలిచి ప్లే స్లిప్పులు ఇవ్వాలి, ఉపాధి పనుల దగ్గర ఉపాధి సిబ్బంది పరిశీలన చేయాలన్నారు. 15 రోజులకు ఒకసారి బిల్లు ఇవ్వాలి, ప్రతి జాబ్ కార్డు కి 200 రోజులు పని కల్పించాలి, రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. మేటీలకి ఒక్కొక్కరిపై రూ.5 పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 18** మండలంలోని భాకరాపేట, మాధవరం, మొహిద్దిన్, సాహెబ్ పల్లి, తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే పండుగ సందఠరేగా క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న నిష్కలంక మాత దేవాలయంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందఠరేగా క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థన లు చేసి ఏసుప్రభు సిలువ యాత్ర చేపట్టారు ఈ సందఠరేగా ఫాదర్ జోసఫ్ లారెన్స్ మాట్లాడుతూ, సమస్త మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయముల పట్ల, కరుణ శత్రువుల పట్ల క్రమ ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం ఈ ప్రపంచానికి, జీసస్ పవిత్రమైన సందేశాన్ని ఇచ్చారని యేసయ్య సిలువపై పలికిన మాటలు తండ్రి వీరేమి చేయు చున్నా రో, వేరేరు గరు వీరిని క్షమించమని చెప్పెను అని యేసయ్య సిలువపై అన్న మాటలు నేటికీ గుర్తున్నాయని గుడ్ ఫ్రైడే సందఠరేగా సిలువ యాత్ర చేపట్టి ప్రత్యేక ప్రార్థన చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో చాముండేశ్వరి పేట, నిర్మలగిరి కాలనీ, క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వైభవంగా గంగాభవాని అమ్మవారికి లక్ష కుంకుమార్చన





**సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 18** మండలంలోని మాధవరం-1 పంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగాభవాని అమ్మవారి 33 వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందఠరేగా.సాయంత్రం 5 గంటల నుండి అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన లక్ష కుంకుమార్చన'(పుణ్యస్త్రీ వ్రతం),కార్యక్రమం వైభవంగా జరిగింది.అనంతరం పూజలో పాల్గొన్న పుణ్యస్త్రీలందరికి అమ్మవారి ప్రసాదంగా మంగళప్రదమైన గాజులు,పసుపు కుంకుమలు అందజేశారు.

## మైనారిటీల హామీలను నెరవేర్చడమే లక్ష్యం

**-24 గంటల వ్యవధిలో పాస్టర్ల అకౌంట్లకు గౌరవ వేతనం జమ**

**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి . ఏప్రిల్ 18 . పల్లె వెలుగు ):**మైనారిటీలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ముందుకెళుతున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.రాష్ట్రంలోని పాస్టర్లకు ఒకేసారి 7 నెలల గౌరవ వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 30 కోట్లు విడుదల చేయడమే కాకుండా, కేవలం 24 గంటల లోపలే ఆ మొత్తాన్ని పాస్టర్ల అకౌంట్లకు జమ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ అమరావతిలో శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.2014 మే నెల నుంచి నవంబర్ వరకు 7 నెలల గౌరవ వేతనం, ఒక్కొక్కరికి రూ.35000 మొత్తాన్ని గుడ్ ఫ్రైడే కు ముందు రోజున రాత్రికి వారి అకౌంట్లకు జమ చేసేసామని, మైనారిటీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు ప్రభుత్వం విడుదల చేసిన గౌరవ వేతనం చెల్లింపులో నెలకు ఒక్కొక్కరికి రూ. 5000 ప్రకారం 7 నెలలకు ఒకేసారి రూ. 35000 ను 8412 మంది పాస్టర్లకు చెల్లింపు ప్రక్రియ ఆన్లైన్ లో పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగిలిన కేవలం 15 మందికి మాత్రం వారికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ నెంబర్లు యాక్టివేషన్ లో లేని కారణంగా గౌరవ వేతనం జమ కాలేదని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మైనారిటీల పక్షపాత ప్రభుత్వంగా వారి సంక్షేమానికి ప్రభుత్వం ఆహర్నిశలు క ృషి చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

## ఏపీలోని పశ్చిమ ప్రజలకు తాగు, సాగు నీరు అందించాలి

**- సీనియర్ న్యాయవాది, వైసీపీ నేత కారుమంచి**



**మంత్రాలయం ఏప్రిల్18 పల్లె వెలుగు ప్రతినిధి)** సీనియర్ న్యాయవాది రామక ృషా?రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వేదవతి, నగరడోణ రిజర్వాయర్ల పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. పశ్చిమ ప్రాంత ప్రజలకు సాగు, తాగు, సాగు నీటి కష్టాలు తీర్చాలని ఆయన హితవు పలికారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ లో వేసవి కాలంలో ప్రజలు, రైతులు సాగు, తాగు నీరులేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారని వైసీపీ లీగల్ సెల్, జిల్లా మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది రామక ృషా?రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు, రైతులకు అన్ని రంగాలలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టక పోతే రాబోయే రోజుల్లో జిల్లా రాజకీయ నాయకులు తీవ్రస్థాయిలో ఉద్యమించడం తప్పదని రామక ృషా?రెడ్డి హెచ్చరికలు చేశారు.

# మూగజీవుల దాహార్తికి ప్రాముఖ్యత ఎస్సై దయాహ ృదయం

**ఎస్సై కాసుల శ్రీనివాసరావు పై ప్రశంసల వర్షం కురిపిచిన నేటిజన్లు..**



**మద్రిపాడు ఏప్రిల్ 18 పల్లె వెలుగు :** అసలే వేసవి కాలం... ఎండల తీవ్రత అధికమై ఉక్కపోతతో కూడిన అధిక ఉషో?గ్రతలు నమోదు అవ్వి అల్లాడుతుంటే...అంతంత మాత్రం కురిసిన వర్షాలతో ఎక్కడ చూసినా ఎండుకుపోయిన వాగులు.. వంకలు.. చెరువులతో నోరులేని మూగజీవుల కష్టాలు అన్నీ ఇన్ని అని సెప్పుకోలేని దీన దుస్థితి నెలకొన్న నేపథ్యంలో జనావాసంలోకి వచ్చి వాటి యొక్క దాహార్తిని తీర్చుకోవడానికి వానరాలు పడే కష్టాలు అన్నీ ఇన్నీ కావు అని సెప్పుకోవాలి. ఇటువంటి పరిస్థితితులలో ఒక సన్నివేశం చూపారులను కట్టివేసింది. వివరాలలోకి వెళితే మద్రిపాడు మండల కేంద్రంలోని రక్షకభట నిలయం పరిసర ప్రాంతం లో కొన్ని వానరాలు వేసవి తాపానికి నీటికోసం అలమాలడుతున్న పరిస్థితిని స్థానిక ఎస్సై కాసుల శ్రీనివాసరావు గమనించి మూగజీవాలపై తనకున్న దయహ ృదయాన్ని వ్యక్త పరిచేందుకు గానూ వానరాలాకు వాటర్ బాటిల్ ల సాయంతో వాటి దాహార్తిని తీర్చారు. ఈ సంఘటన అక్కడి చూపరులను కట్టివేసే సన్నివేశం చుసిన పలువురు నేటిజన్లు ఎస్సై కాసుల శ్రీనివాసరావుపై ప్రశంసల వర్షం కురిపించారు.



## మనవాళి రక్షణకు ఏసుప్రభు సిలువ వేయబడ్డారు.

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నందికొట్కూరు. ఏప్రిల్ 18 .పల్లె వెలుగు ):**మనవాళి రక్షణ కోసం ఏసుప్రభు సిలువ వేయబడ్డారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శుక్రవారం నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ లో ఉన్న హెూలీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మానవాళి రక్షణ కొరకు ఏసుక్రీస్తు ప్రభువు సిలువ వేయబడిన దినముగా శుభ శుక్రవారముగా క్రైస్తవులు ఈ పండుగను జరుపుకుంటారని, ఏసుప్రభువు చూపిన దయ, ప్రేమ, కరుణలను అందరూ పాటించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహాక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మారుతి నగర్ కౌన్సిలర్ లాల్ పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిలవకుండా చర్యలు





**కర్నూలు పల్లె వెలుగు..** నగరంలోని అశోక్ నగర్ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద వర్షం పడినప్పుడు నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. శుక్రవారం అక్కడ జరుగుతున్న మురుగు కాలువల పునరుద్ధరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల వర్షం కురిసినప్పుడు అశోక్ నగర్ రైల్వే బ్రిడ్జి కింద వర్షపునీరు నిలిచి, వాహనదారులు ఇబ్బంది పడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజి భరత్ ద ృష్టికి వచ్చిందని, అప్పుడే తక్షణమే తాత్కాలిక పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు 25 మంది ప్రత్యేక సిబ్బందితో చర్యలు చేపట్టామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య పర్యవేక్ష అధికారి నాగరాజు, తనిఖీదారుడు రాఘవేంద్ర, పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**క్రిష్టిపాడు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు**

**దొర్నిపాడు ఏప్రిల్ 18 పల్లె వెలుగు** దొర్నిపాడుమండలంలో నీ క్రిష్టిపాడు గ్రామంలో వారం గుడ్ ఫ్రైడే వేడుకలనుభక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందఠరేగా మతబోధకులు మాట్లాడుతూ విశ్వశాంతికోసం క్రీస్తు సిలువపై చేసిన ప్రాణత్యాగానికి ప్రతీకగా గుడ్ఫ్రైడేను జరుపుకుంటారని బోధకులు సంజీవ, తిమ్మయ్య, సుందర్, మనోజ్, ఇమ్మానుయేలు, యోహాను దైవసందేశం ఇచ్చారు. ఉపవాస ప్రార్థనల అనంతరం ఏడీఏ కుందవరం చెన్నయ్య క్రిష్టిపాడు చర్చిలో భోజనాలను ఎర్పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



# అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి కృషి







## -గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను 6 నెలల్లో పూర్తిచేస్తాం
## -కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి

**ఆళ్లగడ్డ ప్రతినిధి. ఏప్రిల్ 18 . పల్లె వెలుగు :**అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు మంత్రి వెంట పాల్గొన్నారు. తొలుత ఆలయం వద్దకు చేరుకున్న కేంద్రమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర?కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆయనచే విశేష పూజలను చేయించారు. అనంతరం స్వామి వారి చిత్రపటాలను అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ సందరరేగా కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ అహోబిల శ్రీలక్ష్మి నరసింహ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని అహోబిలంలో స్వామివారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కర్నూలు జిల్లాలో గల ఓర్వకల్ వద్ద గల సోలార్ ప్లాంట్ లో అత్యధిక విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు చేయడం జరుగు తోందని కేంద్రమంత్రి ప్రహ్లాదు జోషి తెలిపారు. ఓర్వకల్ మండలం పిన్నాపురం గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను రానున్న 6 నెలల్లో పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని అన్నారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని త్వరలోనే పనులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మంత్రి జోషి హామీ ఇచ్చారు. దేశాభివృద్ధి కోసం నిత్యం శ్రమించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో సోలార్ ప్లాంట్ లో 1700 మెగావాట్ల విద్యుత్తు ఉత్పాదనకు ముమ్మారంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.కేంద్ర మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయండి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18 . పల్లె వెలుగు ):**ఈనెల 19వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వరా?ంధ్ర – స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. శుక్రవారం స్వరా?ంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై జిల్లాధికారులు, సంబంధిత మండల అధికారులతో టెలికానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వరా?ంధ్ర – స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయడంతో పాటు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించి పాల్గొనేలా చూడాలని ఎంపీడీవోలు తాహిల్దరులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శులు సైతం స్వఛరేద స్వరా?ంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారని... ఈ మేరకు జిల్లాలో అందరినీ భాగస్వాములు చేసి స్వఛ్ఛ అమలుపై ఆర్టీవోలు, డిఎల్డిఓలు, డిఎల్పిఓలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమిషనర్లు, సిడిపివోలు, మండల మెడికల్ ఆఫీసర్స్, ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశుద్ధ కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొనేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో పాడైపోయిన కీబోర్డు, మౌస్, మానిటర్స్, సిపియు, యుపిఎస్, స్టెబిలైజర్ ఇతర కంప్యూటర్ పరికరాల జాబితాను తయారుచేసి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రీయూస్) సెంటర్లకు తరలించి సంబంధిత జాబితాపై రసీదు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనికిరాని పరికరాలకు సంబంధిత ఏజెన్సీ వారు వెలకట్టి నగదు మొత్తాన్ని అందజేస్తారన్నారు. స్పెషల్ అధికారులందరూ సంబంధిత మండలాల్లో చురుకుగా పాల్గొని స్వఛ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమంలో అందర్నీ భాగస్వాములు చేసే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని, వాటి పునర్వినియోగంపై



ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఎస్సీ వర్గీకరణ పై వైకాపా గోడమీద పిల్లిలా వ్యవహరించింది

## ఎస్సీ వర్గీకరణ అమలు ఘనత సి.ఎం. చంద్రబాబుదే, టిడిపి నాయకులు " కదిరికోట ఆదెన్న



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 18** ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గోడమీద పిల్లిలా వ్యవహరించిందని, దళితుల సంక్షేమాన్ని వైకాపా నాడు గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్రంలో... వర్గీకరణను అమలు కోసం ఆర్డినెన్స్ తీసుకురావడం వల్ల దేశంలోనే దాన్ని అమలు చేసిన తొలి వ్యక్తిగా సీఎం చంద్రబాబుకు ఘనత దక్కుతుందని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. ఆయన శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ... నాడు ఎస్సీ వర్గీకరణను 2000 నుండి 2004 వరకు నాలుగేళ్లు అమలు చేసిన సమయంలోను నేడు ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండడం ఎస్సీ 59 ఉప కులాలకు అదృష్టమన్నారు. నాడు నేడు అమలు చేసి వర్గీకరణ దళితులకు సమాదరణ అని నిరూపించిన పరిపాలకుడు చంద్రబాబు నాయుడన్నారు. నేడు జీవో ఎం.ఎస్.నెంబర్:19, తేది:17-4-2025 , ఆర్డినెన్స్ నెంబర్- 2 ఆఫ్ 2025 జారీచేసి రాష్ట్ర గవర్నర్ ఆమోదం పొంది గెజిట్ ముద్రణకు ఆదేశాలు జారీ చేయడంతో నేటి నుండి ఎస్సీ వర్గీకరణ అమలవుతుందన్నారు. దీని ప్రకారం గ్రూప్ -1 కేటగిరికి చెందిన రెల్లి 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్- 2 కు చెందిన మాదిగ,18 ఉప కులాలకు 6.5 శాతం, గ్రూప్-3 కు చెందిన మాల 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందన్నారు. మూడు ఎస్సి గ్రూపుల విషయంలో 200 రోస్టర్ పాయింట్ విధానాన్ని అవలంబిస్తూనే ఈ విధానాన్ని ఒక్కొక్కటి 1 నుంచి 100 సంఖ్యలో రెండు సైకిల్స్ అమలు చేస్తారని తెలిపారు. నాడు జగన్ విస్మరించిన దళితుల 27 సంక్షేమ పథకాలను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ధరించి ఉపాధి అవకాశాలు కల్పిస్తుండడంతో చంద్రబాబు దళితుల బాంధవుడుగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**కొత్తపల్లి పల్లె వెలుగు** మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం రోజున గుడ్ ఫ్రైడే ను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. కొత్తపల్లి, ఎం.లింగాపురం, శివపురం, సింగరాజుపల్లె, ముసలిమడుగు, ఎర్రమఠం గ్రామాలలో సీఎస్వీ సంఘం పాస్ట్రేట్ చైర్మన్ భరత్ వాకర్ బాబు. గువ్వలకుంట్ల, జీ.వీరాపురం, కొత్తపల్లి, గుమ్మడాపురం గ్రామాలలోని ఆర్సీఎం చర్చిలలో ఫాదర్ బెర్నాడ్.. దుద్యాల, కొక్కెరంచ గ్రామాలలోని సీఐఎస్ఐ చర్చిలలో ఆ సంఘ ప్రాస్ట్రేట్ చైర్మన్ జీవన్ ఇమ్మానియేల్, దుద్యాల ఏబీఎం చర్చిలో సంఘ గురువు రవికుమార్లు ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. యేసుక్రీస్తూ సిలువలో పలికిన ఏడు మాటలు, ఆయన మరణ వృత్తాంతంను వివరించారు. ప్రతి ఒక్కరు యేసు బోధనలను అనుసరిస్తే ప్రేమ, శాంతి, కరుణ వంటి మంచి మార్గంలో నడుస్తారని తెలపారు. యేసుక్రీస్తును అనుకరిస్తే పాపంను వీడి నిత్యజీవంలోకి నడిపింప బడతారని వెల్లడించారు.



# కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామిల్ని తక్షణమే అమలు చేయాలి

## -సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో 21న జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18 .పల్లె వెలుగు :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు దాటిన ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నిటిని తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 21న నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆందోళన నిర్వహిస్తున్నట్టు తెలిపారు దీనికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా ఎం శంకర్ చౌడప్ప రాంబాబు మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల సమయంలో జగన్ కంటే మించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఊరు రా ఊదరగొట్టారని ప్రజలను నమ్మించి అధికారం చేపట్టి పది నెలలు దాటిన వృద్ధాప్య పింఛన్ను మరియు ఉచిత సిలిండర్ మినహా ఏ ఒక్క హామీని సంపూర?ంగా అమలు చేయలేదని ఆయన విమర్శించారు.తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున చెల్లిస్తామని చెప్పారే తప్ప విద్యా సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఇంతవరకు దాని ఊసే లేదన్నారువ్గ యువగలంలం పేరిట 20 లక్షల ఉద్యోగాల కల్పన నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 అన్నారు ఇంతవరకు పైసా చెల్లించలేదన్నారు ఎస్సీ ఎస్టీ మరియు బీసీలకు 50 సంవత్సరాల నిండిన వారికి వారికి పెన్షన్ హామీ ఇచ్చారు .ఇంతవరకు ఆ ప్రస్తావనే లేదన్నారు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేశారే తప్ప ఇంతవరకు సంవత్సరం కావస్తున్న రకరకాల కారణనాతో కాలయాపన చేస్తూ ఇంతవరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు.అలాగే జాబ్ క్యాలెండర్ అన్నారు ఇంతవరకు దాన ఊసే లేదన్నారు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు 20 వేల రూపాయలు పంట సాయం అందిస్తామన్నారు కానీ 10 నెలలు దాటి నయా పైస విదిల్చలేదన్నారు .ఆర్టీసీల్లో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం పథకం అటకెక్కించారని ఆయన విమర్శించారు దాదాపు 176 హామీలను ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఊరూరా తిరిగి ప్రచార ఆరాటం నిర్వహించి ప్రజలను నమ్మించి దగా చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించాడు .ఈ మోసాలు ద్రోహాలకు వ్యతిరేకంగా ఉద్యమించే బాధ్యత ప్రజలపై ఉందని ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే 21వ తేదీ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడుతామని ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు నంద్యాల జిల్లా కార్యదర్శి ఏ రాంబాబు ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం డివిజన్ నాయకులు రాజు లక్ష్మణ్ సురేష్ మనోజ్ భాస్కర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు .

# ఢిల్లీలో ఈ నెల 22 నుంచి 'దేవి' బస్సులు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు, ప్రభుత్వం 'మొహల్లా ఎలక్ట్రిక్ బస్ సర్వీస్'ను ప్రారంభించనుంది. అధికారికంగా 'ఢిల్లీ ఎలక్ట్రిక్ వెహికల్ ఇంటర్చేంజెస్' (%ణజుఎ×% – దేవి)గా పిలిచే ఈ సేవలు ఏప్రిల్ 22, 2025న మొదలవుతాయని నివేదికలు తెలుపుతున్నాయి.

# గరుత్మంతుడు సేవలో ఖాదర్పూర్ గ్రామప్రజలు..

## విగ్రహదాత కొండ్రెడ్డి రమణారెడ్డి(మాదయ్య)కు గ్రామ ప్రజల అభినందనలు..



**మర్రిపాడు ఏప్రిల్ 18 పల్లె వెలుగు:** మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్పూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించబడునున్న శ్రీ సీతారామ కోదండ స్వామి వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అందరికీ తెలిసిన విషయమే. ఉత్సవాలకు గానూ గరుత్మంతుడి విగ్రహాన్ని గతంలో కొండ్రేడ్డి రమణారెడ్డి అలియాస్ మాదయ్య అనే దాత ముందుకు వచ్చి విగ్రహాన్ని బహూకరించారు.. విగ్రహాన్ని బహుకరించి కొన్ని సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మళ్లీనూతన విగ్రహాన్ని దేవాలయానికి బహుకరించేందుకుగానూ సుమారు 70వేలు తన సొంత నిధులను వెచ్చించి గ్రామంపై తనకున్న ప్రేమాభిమానాలను చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని తోపు నందు నూతన గరుత్మంతుడి విగ్రహాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తిరుణాళ్లను తలపించే విధంగా బాణసంచాల ప్రతిధ్వనుల నడుమ..పలు సాంస్కృతిక నృత్యాలతో దేవాలయం వద్దకు చేర్చి పండుగ వాతావరణం నడుమ గ్రామస్తులందరూ ఐకమత్యంగా గరుత్మంతుని ఉత్సవకార్యక్రమం నిర్వహించడం జరిగింది. విగ్రహాన్ని గ్రామ దేవాలయానికి బహుకరించిన దాత కొండ్రెడ్డి రమణారెడ్డి అలియాస్ మాదయ్య ను గ్రామస్తులు అందరూ అభినందించి.. ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు వారి కుటుంబానికి పుష్కలంగా దక్కాలని కోరారు.



# క్రీస్తు మరణించిన రోజు శుభ శుక్రవారం అని పిలుస్తారు



**పల్లె వెలుగు గడివేముల** ఈ రోజు గడివేముల ఏ బి మ్ చర్చిలో శుభశుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందరరేగా స్థానిక సంఘ కాపరి రెవరెండ్ టి. జాషువా గారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ లోకంలో ఉన్న ప్రజలందరిని రక్షించుటకు ఈ శుభ శుక్రవారంన కలువరి సిలువలో తన ప్రాణం పెట్టాడని, ఆయన కార్చిన రక్తం వలన ప్రజలందరూ ఈ దినమున రక్షించబడ్డారని తెలియజేశారు. ఆయన కరుణ, త్యాగము మరువలేనివని సూచించారు.జీసస్ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటారు. ప్రార్థనలో గడుపుతారు.

# వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహప్రతిష‘ మహోత్సవము.





**పల్లె వెలుగు /చాగలమర్రి న్యూస్ :** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామం పరిసరాల్లో అహోబిలం రహదారి నందు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందరరేగా శుక్రవారం గణపతి పూజ , కలశపూజ , నవగ్రహ పూజ నిర్వహించి అభినవ శంకరానంద స్వాముల వారి చేతుల మీదుగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష‘ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం రిటైర్డ్ ఎస్పై నరసయ్య గ్రామ పెద్దలు , మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వేద పండితులు నరసింహ ప్రసాద్ శాస్త్రి హిందూ సంప్రదాయ పద్ధతిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమం , కోలాటం వంటి సాంస్కృతి కార్యక్రమాలతో నిర్వహించారు.పూజారుల ఆధ్వర్యములో హెూమయాగాలు నిర్వహించి పూరా?హుతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చాగలమర్రి మండల భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సల్లా నాగరాజు , కొండారెడ్డి , సురేంద్ర , శంకరాచారి , గ్రామస్తులు , పాల్గొన్నారు.

# కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న చాగలమర్రి టీడీపీ నాయకులు.



**పల్లె వెలుగు /చాగలమర్రి న్యూస్** చాగలమరి పట్టణంలోని కొలిమి షరీఫ్ కుమారుడు కొలిమి అష్రఫ్ కుమారుల కేశాఖండన కార్యక్రమం రేవనూరు హుసేన్ వలి స్వామి దర్గాలో జరిగింది.ఈ కేశఖండన కార్యక్రమానికి చాగలమర్రి మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చాగలమర్రి మండల 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు , అలాంస గారి మౌలాలి , కొలిమి షరీఫ్ , కొలిమి అష్రఫ్ , టీడీపీ ప్రచార కార్యదర్శి ముల్లా గఫారే , పేరెంట్స్ కమిటీ చైర్మన్ జల్సా గౌస్ మొహిద్దిన్ , ఈయంబి మహబూబ్ బాషా , పార్టీ అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

# సిద్దేశ్వరం ప్రజా బహిరంగ సభను జయప్రదం చేయండి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18 పల్లె వెలుగు ):రాయలసీమ పట్ల నిర్లక్ష్యం, వివక్ష, వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధికి పట్ల పరాకాష్టకు చేరిన ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రాయలసీమతో సహా నెల్లూరు ప్రకాశం జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివ ృద్ధి దిశగా మే 31 న సిద్దేశ్వరం దగ్గర ప్రజా బహిరంగ సభను నిర్వహిస్తున్నామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రకటించారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందరరేగా మే 31 న సిద్దేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగ సభకు సంబంధించి నంద్యాల సమితి కార్యాలయంలో శుక్రవారం సమితి ప్రతినిధులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందరరేగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి రంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాటు రాయలసీమకు త్రాగు నీరు కూడా అందకుండా క ృష్ణా? జలాలను 2015, 16 వ సంవత్సరంలో కోస్తా ప్రాంతానికి తరలించిన విషయాన్ని గుర్తు చేశారు. పాలకుల ఈ చర్యలకు నిరసనగా 2016 మే 31 న 30 వేలాదిమందికి పైగా ప్రజలే స్వఛరేదంగా సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన చేసారనీ... ఇది రాయలసీమలో ఉద్యమ సూర్తేని రగిల్చిందని పేర్కొన్నారు.సిద్దేశ్వర ఉద్యమానంతరం సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పట్ల సానుకూల సందేశాలిస్తూ, గుండ్రేవుల రిజర్వాయర్ , వేదవతి ఎత్తిపోతల పథకము, ఆర్డీఎస్ కుడి కాలువ తదితర నిర్మాణాలకు శంకుస్థాపన, హంద్రీనీవా ప్రధానకాల వెడల్పు తదితర కార్యక్రమాలకు పాలకులు పాలనపరమైన అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కాని ఈ పనులలో పురోగతి లేకపోగా %ా% తెగిపోయిన అలగనూరు, అన్నమయ్య ప్రాజెక్టులకు ప్రతిపాదనలతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. తెగిపోవడానికి సిద్ధంగా ఉన్న గోరుకల్లు రిజర్వాయర్ వల్ల మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు కలిగే ఇబ్బందులను అసెంబ్లీలో ప్రభుత్వం అంగీకరిస్తున్నదే గానీ బడ్జెట్లో నిధులు కేటాయించడానికి సిద్ధపడకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.ఎన్టీఆర్ మానస పుత్రికగా పేర్కొంటున్న తెలుగంగ ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండి కడప జిల్లాలో బ్రహ్మ సాగర్ ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోయిన, వెలుగోడు రిజర్వాయర్ కు సంబంధించిన అనేక కీలకమైన నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో కంప్లీషన్ రిపోర్టు సబ్మిట్ చేయకపోయినా పాలకులలో చలనం లేదు. ఈ ప్రాజెక్టును నేటికి కూడా పూర్తి చేయలేకపోవడం నందమూరి తారక రామారావు ఆశయాన్ని తూట్లు పొడవడం కాదా అని ప్రశ్నించారు.

# గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు కేటాయించండి.



## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.

సిరివెళ్ల పల్లె వెలుగు) కేసీ కెనాల్ ఆయకట్టు చివరి భూములకు గ్యారంటీగా సాగునీరు అందించుటకు గుండ్రేవుల ప్రాజెక్ట్ నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు మరియు జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ గార్లు సిరివెళ్ల లో పత్రిక ప్రకటన ద్వారా కోరారు. కేసీ కెనాల్ కింద సాగుతున్న భూములకు సక్రమంగా నీరు అందక ఈ సంవత్సరం రై తాంగం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే గారు జోక్యం చేసుకొని కాలువ వెంట తిరిగి, ఉన్నత అధికారులను ఒప్పించి సాగునీరు ఇప్పించడం వల్ల పంటలు పండించుకోగలిగారు. ఇలాంటి పరిస్థితులు కేసి ఆయకట్టు రైతులకు రాకుండా ఉండేందుకై ప్రభుత్వాలుశాశ్వత చర్యలు చేపట్టాలని అందుకోసం కర్నూలు జిల్లాలోని సి. బెలగల్ మండలంలోని గుండ్రేవుల గ్రామం వద్ద తుంగభద్ర నదిపై ప్రాజెక్టు నిర్మించాలని, తద్వారా 2 లక్షల 65 వేల ఎకరాలు కేసి ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. దీనికోసం ఉమ్మడి రాష్ట్రంలో 13.04.2011 న ప్రతిపాదన జరిగిందని, విశ్రాంత ఇంజనీర్ సుబ్బరాయుడు గారు రూపకల్పన చేశారని, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు డి .పి .ఆర్. తయారీ కోసం 01.11.2013 తేదీన 54.95 లక్షలు రూపాయలు మంజూరు చేస్తూ జీవో నెంబర్ 100 కేటాయించారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పడం, శిలాఫలకాలు, ప్రారంభించడం తప్ప ఏమాత్రం ప్రాజెక్టు పనులు జరగలేదు. అందువల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.కావున ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని , త్వరితగతిన గుండ్రేవుల ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని తద్వారా కేసి ఆయకట్టు రైతులకు సాగునీటి, తాగు నీటి కొరత లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా కోరారు. అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కేసి ఆయకట్టు రైతులందరూ రాజకీయాలకతీతంగా గుండ్రేవులప్రాజెక్టు నిర్మాణ సాధన కోసం జరిగే రైతాంగ ఉద్యమాల్లో కలిసి రావాలని కోరారు. జిల్లాలో నేడు రైతాంగం వివిధరకాల పంటలు పండించినా, సకాలంలో ప్రభుత్వాలు మార్కెట్ సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల మధ్య దళారుల చేతుల్లో దోపిడీకి గురవుతూ తీవ్రంగా నష్టపోతున్నారు. వీటిని అరికట్టుటకై సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని , ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వరి ధాన్యం పండించిన రైతులకు 75కేజీ ల బస్తా కేవలం రూ 1250 నుండి రూ 1300 ల కే మధ్య దళారులు కొనుగోలు చేస్తున్నారని, ఎకరాకుపంట దిగుబడి 30 నుంచి 35 బస్తాలు లోపు వస్తున్నాయని, పెట్టుబడి మాత్రం 40 వేల రూపాయల వరకు వస్తుందని, వీటితో పాటు కౌలు కూడా చెల్లించాలని ఫలితంగా కౌలు రైతులు మరియు సొంత రైతులకు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుసంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఆందోళన పోరాట కార్యక్రమాల్లో పాల్గొంటున్న తమఆంధ్రప్రదేశ్ రైతు సంఘం లో రైతులందరూ సభ్యులుగా చేరాలని రైతులను కోరారు.

# రోడ్డు ప్రమాదం ఓ యువకుడి ప్రాణం బలి కోరింది.




పామిడి, అనంతపురం జిల్లా ఏప్రిల్ 18 పల్లె వెలుగు క్రైమ్ న్యూస్ ఈ రోజుల్లో ప్రమాదాలు ఏ స్థాయిలో ఉన్నాయంటే, ఇంటి నుంచి బయలుదేరిన వ్యక్తి మరలా ఇంటికి వచ్చేంతవరకు ఎలాంటి గ్యారెంటీ ఉండవు. ఒక వ్యక్తి చనిపోయాడు అంటే, కేవలం ఒక ప్రాణం పోయేట్లు మాత్రమే కాదు, ఓ కుటుంబం రోడ్డు మీద పడినట్లు. పోలీస్ వాళ్ళు ప్రభుత్వాలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న జరిగే ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

**దీనికి కారణం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదు.** ఇక విదేశీయుల మాటకొస్తే, ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటిస్తారు.

ఎంత ట్రాఫిక్ ఉంటే, అంత అంత స్ట్రిక్ట్ రూల్స్ రెగ్యులేషన్స్ ఉండాలా. ట్రాఫిక్ ఫైన్స్ ను కఠినంగా ఫాలో కావాలా. కానీ మన భారత దేశంలో డబ్బు ఉన్నడికి ఒక రూల్, లేని వాడి కి ఓ రూల్. అందుకే రూల్. అందుకే ఇన్ని కొన్నిరాలు ఘోరాలు. పామిడి లోని 44వ జాతీయ రహదారిపై అయ్యప్ప గుడి సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురం అశోక్ నగర్ చెందిన సమంత(25) మ ృతి చెందారు. సుమంత్ వ్యక్తిగత పనుల పై గుత్తి కి వెళ్లి అనంతపురం రానికి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న కల్వర్టర్ ను టీ కొట్టడంతో మ ృతి చెందేను. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తగిలించారు. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# దంచికొట్టిన ఈదురు గాలుల వాన

## నెలకొరిగిన చెట్లు ఎగిరిపడ్డ ఇంటి పై ఉన్న రేకులు



కొత్తపలి పల్లె వెలుగు: మండలంలో శుక్రవారం తీవ్రమైన ఈదురుగాలులతో కూడిన వాన దంచికొట్టింది. మండలంలోని బండినాయిని పాలెం, పాలెంచెరువు. గువ్వలకుంట్ల, జి.వీరాపురం, బావాపురం, నందికుంట, దుద్యాల, కొక్కెరం, ఎదురుపాడు, గోకవరం గ్రామాలలో మోస్తారు వర్షం కురిసింది.బట్టువారిపల్లె, సింగరాజు పల్లె గ్రామాలలో వడగండ్లతో కూడిన వర్షం దంచికొట్టింది.గువ్వలకుంట్ల ఎస్సీకాలనీలో భక్తుడు ఇంటిపై ఉన్న రేకుల కప్పు ఈదురు గాలుల దాటికి లేచి పడిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న బియ్యం బస్తాలు తడిచిపోయాయి నందికుంట గ్రామ శివారులో ఓ రైతు పొలంలో ఉన్న పొగాకు వర్షానికి తడిపోయింది. కొత్తపల్లి మండల కేంద్రంలో బీసీ కాలనీలో డ్రైనేజీ లేక నీళ్లు రోడ్డుపై మోకాలి లోతు నిలువడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎదురుపాడు నుంచి జడ్డువారిపల్లె వెళ్లే దారిలో ఈదురుగాలులకు రోడ్డుకు అడ్డంగా ఓ పెద్ద చెట్టు విరిగి పడి ప్రజలు ఇబ్బందిపడ్డారు.



# అకాల వర్షం మామిడి రైతుకు అపార నష్టం



బనగానపల్లె ఏప్రిల్ 18 పల్లె వెలుగు శుక్రవారం మధ్యాహ్నం సమయంలో కురిసిన అకాల వర్షం రైతును నిలువునా ముంచి వేసింది మధ్యాహ్నం సమయంలో ప్రచండమైన గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షానికి మండల పరిధిలోని చిన్నరాజుపాలెం తండాలో పితావత్ మదిలేటి నాయక్ గత 15 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న మామిడి చెట్లు నేలకొరిగాయి. నాయక్ 2 ఎకరాల 66 సెంట్లు గల భూమిలో 170 మామిడి చెట్లన. ఈ సీజన్లో వాతావరణం అనుకూలించడంతో కాయ పిందే విపరీతంగా వచ్చి మంచి కాపు తో ఉండేవి వాటిని విక్రయించుకుంటే నా అప్పులు తీరిపోతాయి అని రైతు మురిసిపోయాడు. అయితే శుక్రవారం కురిసిన అకాల వర్షము గాలి వలన రైతు ఆశలన్నీ నేలపాలయ్యాయి వర్షానికి, విపరీతమైన గాలికి 80 చెట్లు పైగా కూకటి వేళ్లతో నేలకొరిగి పడిపోవడం జరిగినది మామిడికాయల పంట నేలపాలైనది. నాకు జీవనాధారమైన ఈ మామిడి తోట తప్ప నాకు ఏమీ లేదు కూలి పని చేసుకుని ఈ మామిడి తోట చూసుకొని బ్రతికే వాడను ఇప్పుడు తీవ్రంగా నష్టపోయాను.కనుక ప్రభుత్వం నన్ను ఆదుకోవాలని రైతు ఆవేదనతో వాపోయారు.



సిరివెళ్ల పల్లె వెలుగు) నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శుక్రవారం నాడు సెంట్రల్ మినిస్టర్ ప్రహల్లాద జోషి గారు నరసింహస్వామి దర్శనార్థం రావడం జరిగింది అక్కడ ఆళ్లగడ్డ నియోజకవర్గం బిజెపి నేత డాక్టర్ మందుల రామక ృష? సెంట్రల్ మినిస్టర్ ప్రహ్లాద జోషి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో ఉన్నటువంటి సమస్యల గురించి ఆయనకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి మరియు వివిధ శాఖల అధికారులు బిజెపి కార్యకర్తలుపాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ



శిరివెళ్ల : సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని యాలూరు సమీపంలో గల కేసీ కెనాల్ కట్ట వద్ద గల దేవస్థానంలో శుక్రవారం జరిగిన వివాహానికి హాజరై అశోక్ కుమార్, వెంకట సుధా నూతన దంపతులను శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం వివాహానికి హాజరై ఆశీర్వదించారు. శిరివెళ్ల గ్రామానికి చెందిన సగ్గేల బాలుడు పద్మావతి దంపతుల కుమారుడు అశోక్ కుమార్ వెంకట సుధా వివాహం యాలూరు సమీపంలోని కేసీ కెనాల్ కట్టమీద గల శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో జరిగింది. ఈ వివాహానికి హాజరై ఆశీర్వదించి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో ఆదర్శ దంపతులుగా జీవనం సాగించాలని ఎంపీపీ కోరారు. ఈ వివాహ వేడుకలకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్ ఎంపీటీసీలు వార్డు సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు ఎంపీపీ వెంట ఉన్నారు.

# వివాహా వేడుకల్లో వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి



పెద్ద కడబూరు పల్లె వెలుగు ఏప్రిల్ 18 పెద్దకడబురు మండలం,చిన్నతుంబలం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు శుక్రవారం నాడు గొసిలి మహాదేవ%ఢ%నరసమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి%ఢ%లావణ్య వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి ,గ్రామ వైసీపీ నాయకులు వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు

# క్షమా గుణమే క్రీస్తు మార్గం

## ఘనంగా గుడ్ ఫ్రైడే..

## యర్రగుంట్ల ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



శిరివెళ్ళ: (యర్రగుంట్ల)బీ మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల ఆర్.సి.యం చర్చిలో ఫాదర్ ప్రకాష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా ఫాదర్ ప్రకాష్ గారు మాట్లాడుతూ దయ, క్షమాగుణం, మానవజాతి మనుగడకు ఏకైక మార్గమని ప్రబోధించిన నవయుగ కర్త క్రీస్తు ప్రభువు అని సమస్త మానవాళికి చేసిన పాపాల ప్రాయశ్చితానికి కోసం ఆయన శిలువపై ప్రాణాలు అర్పించి తిరిగి మూడో రోజు సమాధి నుండి లేచాడన్నారు. పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలని బోధించాడని అన్నారు. క్రైస్తవ మత విశ్వాసం ప్రకారం ఏసుక్రీస్తు శుక్రవారం శిలువ వేయబడ్డారని ఆరోజున గుడ్ ఫ్రైడే జరుపుకుంటారని ఈ సందరరేగా తెలియజేశారు. యర్రగుంట్ల గ్రామ క్రైస్తవులు దయామయున్నీ తలుస్తూ ఉపవాసం, ప్రత్యేక ప్రార్థనలు చర్చిలలో చేశారు.

# ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో కూటమి పార్టీల సమావేశం




అనంతపూర్ అర్బన్ ఏప్రిల్ 18పల్లె వెలుగు అనంతపురంలో ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భారత్ ఆధ్వర్యంలో ఓటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, జేసీ అస్మిత్ రెడ్డి, దగ్గుబాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, అండారు శ్రావణి, అహుడ చైర్మన్ వరుణ్, పలువురు ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ, పాల్గొన్నారు. జిల్లా అభివ ృద్ధిపై చర్చించారు.

# మధార్ వలి దర్గాలో ప్రత్యేక పూజలు.

## చిన్నారులను ఆశీర్వదించిన టిడిపి మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి



శిరివెళ్ల పల్లె వెలుగు) సిరివెళ్లమండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మద్దగారి కరీం కుమారుల యొక్క కేశఖండన మహొూత్సవ కార్యక్రమానికి మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. నందిపల్లె గ్రామంలో గల మదార్ వలి దర్గా సన్నిధి యందు ప్రత్యేక పూజలు నిర్వహించారు . మద్దగారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు కేశఖండన మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొనీ చిన్నారులను ఆశీర్వదించారు. అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని చిన్నారులను దీవించారు. కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారి వెంట పలువురు టిడిపి నేతలు ప్రముఖులు బోయలకుంట్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

### చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
### భక్తిగీతాలతో ఏసుక్రీస్తు ఆరాధన
### దైవ సందేశం వినిపించిన పాస్టర్లు

**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 18 వ తారీకు** గూడూరు మండలం జులకల్ గ్రామంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11. గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు దైవ సందేశం శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు. లోక పాపములను పోగొట్టుటకు శిలువ ఎక్కాడు. ఆ రోజున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం ఈరోజు ప్రత్యేకత. దైవ సేవకుడు ఏ ఇమ్మానుయేలు దైవ సందేశం చేశారు క్రైస్తవ సోదరులకు సంవత్సరం మొత్తం మీద రెండు మూడు పండుగలు మాత్రమే ఉంటాయి. అందులో ముఖ్యమైనవి క్రిస్మస్, గుడ్ ఫ్రైడే ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో వచ్చే గుడ్ ఫ్రైడేను జరుపుకుంటారు

**గుడ్ ఫ్రైడే అంటే** గుడ్ ఫ్రైడే అంటే సరైన అర్థం తెలియక చాలామంది అదేదో పండగలా భావిస్తారు. ఇందుకు కారణం ఆ పదంలో 'గుడ్' అంటే శుభం అని ఉండటమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడ్ అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను జీసస్ సిలువపై పణంగా పెట్టాడని చెబుతారు. జీసస్‌ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటారు. ప్రార్థనలో గడుపుతారు. యేసు క్రీస్తు శిలువపై పలికిన ఏడు చివరి మాటలు క్రైస్తవ మతంలో అత్యంత పవిత్రమైనవిగా భావించబడతాయి. ఈ మాటలు ఆయన మానవత, దైవిక ప్రేమ, క్షమాశీలత మరియు రక్షణ యొక్క సారాన్ని వివరిస్తాయి.

1. తండ్రీ, వీరు ఏమి చేస్తున్నారో వీరికి తెలియదు, వీరిని క్షమించుము. **(లూకా 23:34) అర్థం:** తనను శిలువ వేసేవారిని కూడా యేసు క్షమించమని ప్రార్థించాడు. ఇది శత్రువుల పట్ల అపారమైన క్షమాభావాన్ని చూపిస్తుంది.

సందేశం: మన శత్రువులను కూడా ప్రేమించాలి, క్షమించాలి. 2. నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉంటావు.

(లూకా 23:43) **అర్థం:** శిలువపై ఉన్న ఒక దొంగ పశ్చాత్తాపంతో యేసును విశ్వసించగా, ఆయన అతనికి స్వర్గం వాగ్దానం చేశాడు. **సందేశం:** ఏ మనిషి చేసిన పాపాలు ఎంత ఘోరమైనవైనా, నిజమైన పశ్చాత్తాపంతో దేవుని దగ్గరకు వస్తే అతడు రక్షించబడతాడు. 3. అమ్మా, ఇదిగో నీ కుమారుడు%ూ% ఇదిగో నీ తల్లి. (యోహాను 19:26-27)

అర్థం: యేసు తన తల్లి మరియను తన ప్రియ శిష్యుడు యోహానుకు అప్పగించాడు. ఇది కుటుంబం మరియు సంఘం పట్ల బాధ్యతను తెలియజేస్తుంది. **సందేశం:** మనం ఒకరికొకరు జవాబుదారీతో ఉండాలి, ప్రత్యేకించి అనాథలు మరియు అనాథల పట్ల 4. ఎలీ, ఎలీ, లమా సబక్తానీ? (నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు విడిచివేసావు?) (మత్తయి 27:46, మార్కు 15:34) **అర్థం:** ఇది కలవరపాటు మరియు విడిచిపెట్టబడిన భావాన్ని వ్యక్తం చేస్తుంది. యేసు మానవుల పాపాలను తనపై ధరించడం వలన తండ్రి దేవుడు ఆయనను తాత్కాలికంగా విడిచిపెట్టాడు. **సందేశం:** మనం కష్ట సమయాల్లో కూడా దేవుని మీద విశ్వాసం ఉంచాలి. 5. నాకు దాహంగా ఉంది. **(యోహాను 19:28)**

**అర్థం:** ఇది యేసు మానవ శరీరం యొక్క బాధను తెలియజేస్తుంది. ఆయనకు శారీరకంగా దాహం ఉంది, కానీ ఆధ్యాత్మికంగా మానవుల రక్షణకోసం తృష? కలిగి ఉన్నాడు.

సందేశం: మన అవసరాలను దేవునికి తెలియజేయాలి, ఆయనే మనకు తృప్తినిస్తాడు.

**6. సాధించితిని.**

**(యోహాను 19:30)** అర్థం: యేసు తన భూమి మీద పనిని పూర్తి చేశాడు. పాపాన్ని ఓడించి, రక్షణ మార్గం సిద్ధం చేశాడు. సందేశం: దేవుని యొక్క ప్రణాళిక నిర్వహణలో మనవంతు కూడా ఉంది. 7. తండ్రీ, నా ఆత్మను నీ చేతుల్లోకి






అప్పగించుచున్నాను. (లూకా 23:46) అర్థం: యేసు తన ప్రాణాలను తండ్రి చేతుల్లోకి అప్పగించాడు. ఇది పూర్తి విశ్వాసం మరియు సమర్పణను చూపిస్తుంది. సందేశం: మన జీవితాలు మరియు మరణాలు దేవుని చేతుల్లో ఉండాలి. ముగింపు ఈ ఏడు మాటలు క్రైస్తవులకు ఆధ్యాత్మిక శక్తిని మరియు ప్రేరణను ఇస్తాయి. గుడ్ ఫ్రైడే రోజున ఈ మాటలను గుర్తుచేసుకుని, యేసు తన ప్రాణాలను అర్పించిన ప్రేమను స్మరించుకుంటారు. ఆయన మూడవ రోజు పునరుత్థానమయ్యాడని నమ్మకంతో, ఈస్టర్ సంతోషంగా జరుపుకుంటారు. దేవుడు ప్రపంచాన్ని ఎంతగా ప్రేమించాడో, తన ఏకైక కుమారుని విశ్వసించేవాడెవడైనా నాశనం కాకుండా నిత్యజీవం పొందేలా ఆయనను ఇచ్చాడు. (యోహాను 3:16)

## ఉపాధి కూలీలు పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేసి, వడదెబ్బ నుండి కాపాడాలి



**పాములపాడు ఏప్రిల్ 18 (పల్లె వెలుగు:**-ఉపాధి కూలీల పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేసి, వడదెబ్బ నుండి ఉపాధి కూలీలను కాపాడాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలో ని, మిట్టకందాల గ్రామంలో ఎస్సీ, ఎస్టీ లు పని చేస్తున్న ఉపాధి పని ప్రదేశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో టెంటు లేక చుట్టుపక్కల ఉన్న చెట్ల కొమ్మలను నీడగా ఉపయోగించుకొని పనిచేస్తున్నారని అన్నారు. తక్షణమే అధికారులు వడదెబ్బ నుండి ఉపాధి కూలీలను కాపాడాలని, ప్రతి గ్రూపుకు టెంట్లు ఏర్పాటు చేసి కాపాడాలన్నారు. తొమ్మిది వారాల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, పని చేసే చోట కూలీలకు వడదెబ్బ నుండి రక్షణ పొందినందుకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, మెడికల్ కిట్లు అందుబాటులో పెట్టాలని, డిమాండ్ చేశారు. వారం, వారము కొలతలు కొలిచి ప్లే స్లిప్పులు ఇవ్వాలి, ఉపాధి పనుల దగ్గర ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పరిశీలన చేయాలన్నారు. ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని అన్నారు. ఒకవేళ ప్రభుత్వము నుండి నిధులు రాకపోతే వెంటనే బిల్లులు పెడితే నంద్యాల జిల్లా కలెక్టర్ ని సంప్రదించి ఖచ్చితంగా బిల్లులు వచ్చేటట్టు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## నా నడక...... నేలపైనే



నా ప్రయాణం....... పేద వర్గాలతోనే నా యుద్ధం....... పెత్తందారులతోనే నా లక్ష్యం..... పేదరికనిర్మూలనే......

మీ....
డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే

## డోన్ సి ఎస్ ఐ చర్చి లో గుడ్ ఫ్రైడే వేడుకలు



**పల్లె వెలుగు ఏప్రిల్ 18** పట్టణం నందు సి ఎస్ ఐ చర్చి లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చి సంఘ కాపరులు రెవరెండ్ మేకల రాజేంద్ర బాబు మరియు రెవరెండ్ సామెల్ బాబు ఇద్దరు మాట్లాడుతూ సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారు. తిరిగి మూడవరోజు సమాధి నుంచి లేచాడు. పొరుగు వారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారు. ఆయనే జీసస్ క్రైస్తవ మత విశ్వాసం ప్రకారం యేసు క్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డాడు. ఏసుక్రీస్తు ను సిలువ వేసిన జ్ఞాపకార్థం గా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటారు. కాబట్టి వారంతా ఈరోజును చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అసలు గుడ్ ఫ్రైడే చరిత్ర ప్రాముఖ్యత గుడ్ ఫ్రైడే ను చాలామంది పవిత్రమైన దినంగా పరిగణిస్తారు. ఏసుక్రీస్తును శిలువ వేసినందుకు గాను, జ్ఞాపకార్థంగా గుడ్ ఫ్రైడే ఏప్రిల్ 15న వచ్చింది. ఏసుక్రీస్తును సిలువ వేసిన జ్ఞాపకార్థం ప్రపంచం వ్యాప్తంగా క్రైస్తవులు జరిపే మతపరమైన సెలవు దినం ఈరోజున ప్రజలు క్రీస్తు మరణం నిమిత్తం చర్చికి వెళ్లి సంతాపం వ్యక్తం చేస్తారు. అందుకే దీనిని హెూలీ ఫ్రైడే అని కూడా పిలుస్తారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్య ఘర్ సోలార్ పథకం ద్వారా సబ్సిడీ ని పొందండి



**పల్లె వెలుగు ఏప్రిల్ 18** డోన్ పట్టణం వినియోగదారులకు అవగాహన కలిగిస్తున్న డోన్ మండల ఏఈ నాగేశ్వర్ రెడ్డి సిబ్బందికి ధన్యవాదాలు నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ డోన్ పట్టణ, మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగేశ్వర్ రెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది డోన్ పట్టణ పురవీధుల యందు వినియోగదారులకు సూర్యమిత్ర సోలార్ వినియోగించుకోవడం వలన ప్రభుత్వ సబ్సిడీ బ్యాంకు రుణాలు పొంది కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ బిల్లులు చెల్లించడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని విద్యుత్ బిల్లులు చెల్లించిన తర్వాత కూడా కుటుంబానికి కొంత ఆదాయ వనరులు చేకూరుతాయని సిబ్బంది ప్రతి వినియోగదారునికి సూచనలు సలహాలు అందించడం జరిగినది. నంద్యాల జిల్లాలో డోన్ మండలంలో విద్యుత్ అధికారులు సూర్య పథకం గురించి మంచి అవగాహన కలిగిస్తున్నారని ఈ అవగాహన వలన దారిద్ర రేఖకుదిగువగా ఉన్న కుటుంబాలకు ఆర్థిక వనరులు చేకూరుతాయని ఇది మంచి పథకం అని గుజరాత్ రాష్ట్రంలో అతి వినియోగదారుడు నెలకు 5000 రూపాయలకు పైగా సంపాదించుకోగలుగుతున్నారని ఈ పథకమును కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని గుజరాత్ రాష్ట్రం మొత్తం ప్రతి కుటుంబము సోలార్ సబ్సిడీని పొందుతున్నారని సోలార్ వాడడం వలన వాతావరణ కాలుష్యం కూడా కలుషితం కాకుండా ఉంటుందని ఈ పథకాన్ని ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగించుకోవాలని అదేవిధంగా విద్యుత్ అధికారులకు మరియు ఏఈ నాగేశ్వర్ రెడ్డి కి వినియోగదారుల సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చర్చిలలో శుభశుక్రవారం ప్రార్థనలు



**బనగానపల్లె ఏప్రిల్ 18 పల్లె వెలుగు** శుభశుక్రవారం సందర్భంగా నియోజకవర్గంలోని మండలాలు గ్రామాలలోని చర్చిలలో క్రైస్తవులు ఏసుక్రీస్తు సిలువ పై పలికిన మాటలను గుర్తు చేసుకుంటూ ప్రార్థనలు జరుపుకున్నారు. కోయిలకుంట్ల బనగానపల్లె పట్టణాలలోని వివిధ చర్చిలలో ఏసుప్రభు సిలువపై పలికిన మాటలను గుర్తు చేసుకుంటూ క్రైస్తవులంతా భక్తిశ్రద్ధలతో ఈ శుభశుక్రవారాన్ని జరుపుకున్నారు. సమస్త పాపులను రక్షించడం కోసమే బలి అర్పణగా ఏసుక్రీస్తు శిలువపై మరణించాడు అని ఫాస్టర్లు వాక్యోపదేశం చేశారు బనగానపల్లె కోవెలకుంట్ల పట్టణ కేంద్రాల్లోని చర్చిలలో మహిళలు పురుషులు అధిక సంఖ్యలో ప్రార్థన కూటములలో పాల్గొన్నారు ఈ ప్రార్థనలు మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగాయి.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి బుగ్గన

**డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 18** కర్నూల్ పట్టణానికి చెందిన కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోట్ల మంజుల దంపతుల కుమార్తె శ్రేయ వివేకానంద విరూపాక్ష నూతనంగా వివాహం అయిన సందర్భంగా వారి ఇంటి దగ్గరికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి , కొత్తపల్లి ఎంపీటీసీ మునీశ్వర రెడ్డి, సీతారామపురం సర్పంచ్ చిట్టే వేణుగోపాల్ రెడ్డి, డోన్ ప్యాపిలి మండలం నాయకులు మెట్టుపల్లి వెంకటేశ్వర రెడ్డి, గజేంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## గుడ్ ఫ్రైడే రోజు పాస్టర్‌లకు కూటమి ప్రభుత్వం శుభవార్త

**కొత్తపల్లి పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం గుడ్ ఫ్రైడే రోజు పాస్టర్లకు శుభవార్త వినిపించింది 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం విడుదలకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024 మే నుంచి నవంబర్ వరకు గౌరవ వేతనం విడుదల చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. 7 నెలలకు గాను ఒకొక్క పాస్టరుకు రూ.35,000 చొప్పున లబ్ధి చేకూరుతుంది. యువగళం పాదయాత్రలో పాస్టర్లతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో గౌరవ వేతనం అందిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది

## కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారు

### గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లాంటి ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ల ద్వారా భారతదేశ మరింత అభివృద్ధి చెందుతుంది

### కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ %ఆ%పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,%ఆ% రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి




**కర్నూలు పల్లె వెలుగు**.....కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ %ఆ%పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,%ఆ% రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.. శుక్రవారం గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్ ను పరిశీలించిన అనంతరం మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అన్నారు..ప్రస్తుతం మనము అభివృద్ధి చెందడంలో ప్రపంచంలో 5వ స్థానంలో ఉన్నామని త్వరలోనే 3వ స్థానానికి చేరుకుంటాము అన్నారు.. గత 10 సంవత్సరాల నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకొని పోతుందన్నారు.. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు తీగలు అనేవి ఉన్నాయని తెలియకుండా ఉన్నవారికి మన ప్రభుత్వంలో కరెంటు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు.. ప్రస్తుతం ప్రతి ఇంటిలో కరెంటుతో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు.. పిఎం సూర్యగర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జ్ లకే విద్యుత్ వినియోగించుకుంటున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ఇది కేంద్ర ప్రభుత్వ పని చేసే విధానమని తెలిపారు... ఈ ప్రాజెక్టు వల్ల తను చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉన్నాను అన్నారు.. ఎందుకంటే ఇది ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు అని ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం అదే నీటిని మళ్లీమళ్లీ వినియోగించుకుని విద్యుత్తు ని ఉత్పత్తి చేయడం అనేది చాలా మంచి విధానం అన్నారు. ఈ విధమైన ఆలోచనలు మరియు యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇటువంటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వము ఆహ్వానిస్తుందని మరియు వీటికి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.. ఈ ప్రాజెక్టు 60 సంవత్సరాలు పైగా పనిచేసే సామర్థ్యం కలదని ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుందన్నారు.. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తు ను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు..ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లో 4,000 %వీఔ% సౌర, 1,000 %వీఔ% పవన మరియు 1,680 %వీఔ% పంప్ చేయబడిన జలవిద్యుత్ ఉత్పత్తి ఉన్నాయని తెలిపారు.. గ్రీన్ కో కంపెనీ హైడ్రోజన్ పవర్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టులపై పనిచేస్తున్నారని దేశంలోని 20 రాష్ట్రాలలో వీరు వీటిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు..ఈ విధంగా దేశాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు... విలేకరుల సమావేశంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, చిక్బల్లాపూర్ ఎంపీ జి.సుధాకర్ రెడ్డి, గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్, కర్నూల్ ఆర్డీఓ సందీప్ కుమార్ పాల్గొన్నారు..

## రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న వార్నింగ్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా నోటిఫికేషన్లు జారీ చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుర్చీని లాగేస్తామని శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని భావించామని, కానీ నోటిఫికేషన్ల ద్వారా బీసీలకు అన్యాయం చేస్తే ఆయన పదవీ కాలం ముగిసినట్లేనని అన్నారు. బీసీ చైతన్య సభలో ఆయన మాట్లాడుతూ, రూ. 8 లక్షల ఆదాయం ఉంటే పేదవాడు, రూ. 2 లక్షల ఆదాయం ఉంటే ధనవంతుడు అనే విధంగా చట్టాలు రూపొందించారని ఆగ్రహం

## బనగానపల్లెలో భారీ ఈదురుగాలతో కురిసిన వర్షం

### నేలకూలిన భారీ వృక్షాలు , ట్రాఫిక్కు అంతరాయం



**బనగానపల్లె ఏప్రిల్ 18 పల్లె వెలుగు** బనగానపల్లె మండలంలోని బనగానపల్లె - పసుపుల రహదారిలో శుక్రవారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో వర్షం కురిసింది. దీనితో చిన్నారాజుపాలెం నుంచి పెద్దరాజుపాలెం వరకు ఆర్ అండ్ బి రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలు రోడ్డుపై పడి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి సుమారు గంటసేపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి . వర్షాల కారణంగా ఆరుబయట పొలాల్లో విక్రయాలకు సిద్ధంగా ఉంచిన మొక్కజొన్న ధాన్యం దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగా వర్షం వేలిసిన వెంటనే సమీప గ్రామస్తులు రహదారికి అడ్డంగా ఉన్న చెట్లకొమ్మలు నరికి దారి సుగమం చేయటంతో రాకపోకలకు ఇబ్బంది తొలగింది.

## ఇకనుంచి ప్యాసింజర్ ట్రైన్ అనంతపురం నుంచి బెంగళూరు కు



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 18 పల్లె వెలుగు ప్రతినిధి** వేసవి సెలవులు వచ్చేసాయి. అనంతపురం నుంచి బెంగళూరుకు బస్సులో పోవాలంటే తడిచి మోపెడవుతుంది.

డబ్బున్న వాళ్ళు ఎలాగైనా పోతారు. కానీ పేదవాళ్లు, మధ్యతరగతి వాళ్ళు, కొంత బడ్జెట్లో పోతే సరిపోతుంది. అంటే మన గుర్తొచ్చేది ట్రైన్ జర్నీ. ప్యాసింజర్ ఇదే తరుణంలో పుట్టపర్తి నుంచి బెంగళూరుకు వెళ్తున్న ప్యాసింజర్ ట్రైన్ ఇకనుంచి ఇంతకు నుండి బెంగళూరు వెళ్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ప్యాసింజర్ ట్రైన్ అనంతపురం వరకు పొడిగించాలని గతంలో అనేకసార్లు కేంద్రమంత్రి వీరన్న మరియు రైల్వే అధికారులు కలసి విన్నవించినా రిషి ఫలించిందన్నారు. త్వరలో ప్యాసింజర్ ట్రైన్ ని కేంద్ర మంత్రి అనంతపురం నుంచి ప్రారంభిస్తామన్నారు.

# ఈ-వేస్ట్ ను ట్రిపుల్ ఆర్ సెంటర్ లో అందించండి.

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 18పల్లె వెలుగు** నగరంలో ప్రతి ఇంటి వద్ద, దుకాణాల వద్ద ఉత్పత్తి అయిన ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వస్తువులు) ను రాయల్ నగర్ నందు ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ సెంటర్ నందు ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్వరా?ంధ్ర – స్వఛ్ఛాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ప్రతి మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వరా?ంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ తెలిపారు. ఈ నెల ఈ-వెస్ట్ నిర్వహణ, సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ-వేస్ట్ సేకరణ నగరంలోని న్యూ బాలాజి కాలని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఆర్ సెంటర్ వద్ద వద్ద ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు సేకరిస్తామని తెలిపారు. ఎలక్ట్రికల్ వస్తువులు అయిన కంప్యూటర్లు, బ్యాటరీలు, సెల్లులు, ఎలక్ట్రికల్ ఫోన్ తదితర వస్తువులు అన్ని ఆర్ఆర్ఆర్ సెంటర్ వద్ద ఇవ్వ వచ్చునని అన్నారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు పాత మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ – వేస్ట్ అంటే ఏంటి, ఏ ఏ వస్తువులు ఉంటాయి, వాటి సేకరణ, నిర్వహణపై శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద అవగాహన కల్పిస్తామని అన్నారు. నగరంలో సేకరించిన ఈ వ్యర్థాలను బెంగళూరు పంపి వందశాతం నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ లో ప్రజలు, విద్యార్థులు, దుకాణ దారులు పాల్గొని విజయవంతం చేయాలనే కోరారు.



# కొలనుభారతిలో భక్తుల ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి పల్లె వెలుగు** పవిత్ర పుణ్యక్షేత్రం. ఆంధ్ర ప్రదేశ్లో ఏకైక సరస్వతీ క్షేత్రంగా వీరాజిల్లుతున్న కొలనుభారతి క్షేత్రంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. పంచమి మూల నక్షత్రం కావడంతో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి పంచసూక్తములతో అభిషేకాలు, కుంకుమార్చనలు, మంగళహారతి వంటి విశేష పూజలు జరిగాయి. ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ అమ్మవారి సన్నిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులకు బీజాక్షరాలు రాయించి సుమారు 50 మంది దాక అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం.

ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**బేతంచెర్ల:ఏప్రిల్18పల్లె వెలుగు )** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఆర్డినెన్స్ జారి చేయడంతో బేతంచర్ల పట్టణంలోని ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామతీర్థం శేష మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు కలిసి, శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,మందక ృష? మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మరియు కేక్ కట్ సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నంద్యాల జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామతీర్థం శేష మాదిగ మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం లో రిజర్వేషన్ లను పొందుపరిస్తే, ఆ రిజర్వేషన్ లను అభినవ అంబేద్కర్, మహాజన నేత మందక ృష? మాదిగ 30 సంవత్సరాలుగా, నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేసి, నేడు భారతరాజ్యాంగం లోని రిజర్వేషన్ లను, సామాజిక న్యాయ సిద్ధాంతం ప్రకారం అన్ని కులాలకు, వారి వారి జనాభా దామాషా ప్రకారం పంచి పెట్టడం జరిగింది.అలాగే

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో కేంద్రప్రభుత్వం తరుపున సుప్రీంకోర్టు నందు అఫిడవిట్ దాఖలు చేయడం,సుప్రీంకోర్టు నందు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీవర్గీకరణకు అనుకూలంగా కార్యరూపం దాల్చడం జరిగిందని, నంద్యాల జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామతీర్థం శేష అన్నారు.అలాగే ప్రతి విషయంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నంద్యాల జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం తరుపున మరియు విద్యార్థి సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులుతిమ్మయ్య,మధు,చంద్రమోహన్, సాల్మన్, ఎమ్మార్పీఎస్ నాయకులుశివ,మహేష్,తిరుపాలు,హరీష్ మధుఈశ్వరయ్య, ప్రశాంత్,మధు ఈశ్వరయ్య, రాజయ్య,నంద్యాల మధు,మధుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ ఐడి కార్డులు తీసుకోవాలి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ

**కర్నూలు పల్లె వెలుగు.**నగరంలో వయో వ ృద్ధులు ఐడి కార్డులు తీసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 60 ఏళ్ళు పైబడిన పురుషులు, 50 ఏళ్లు పైబడిన మహిళలు సీనియర్ సిటిజన్స్గా పరిగణించబడతారని, వారు తమ సచివాలయాల్లో ఐడి కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో, రూ.40 రుసుము చెల్లిస్తే ఐడి కార్డు మంజూరు అవుతుందని, దీని ద్వారా రవాణా సమయంలో, వివిధ సందరాల్లో క్యూలైన్లు, ఇతరత్రా సమయాల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని, కావున వయో వ ృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీవీ కోరారు.



# గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నందికొట్కూరు ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు )** పట్టణంలోనే మారుతి నగర్ లో శుక్రవారం హోలీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నందు గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందరరేగా హోలీ తెలుగు బాప్టిస్ట్ సంఘం సభ్యులు ఎంపీ బైరెడ్డి శబరి కి ఆత్మీయంగా సాదర స్వాగతం పలికారు. గుడ్ ఫ్రైడే సందరరేగా జరిగిన ప్రత్యేక ప్రార్థన వేడుకల్లో ఎంపీ పాల్గొని మానవాళి రక్షణ కోసం ప్రభువైన ఏసుక్రీస్తు అర్పించిన ప్రాణ త్యాగం మరియు ఆయన పంచిన శాంతి సందేశాన్ని, క్షమాపణానికి మారుపేరే క్రైస్తవమని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎంపీ బైరెడ్డి శబరిమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, నాయకులు తరిగోపుల నాగేశ్వరరావు, క్రిస్టియన్ రీజనల్ సెక్రటరీ ఎస్సీ ఎస్టీ బీసీ నెల్లూరు పాస్టర్ డాక్టర్ జయ కాంత్, కౌన్సిలర్ లాలూ ప్రసాద్, హోలీ తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘస్తులు కెవి రమణ, బోల్లెద్దుల ఏసన్న, కాటేపోగు ఎబినేజర్, సుందర్ రాజ్, సామెల్, ప్రభాకర్, రాజనాల, చంద్ర, దిలీప్, అశోక్, రాజేష్, నవీన్, రాజశేఖర్, దావీదు పాల్గొన్నారు.

# వక్స్ సవరణ చట్టం పూర్తిగా రద్దు అయ్యేంత వరకు ముస్లిం సమాజం పోరాడాలి

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18 .పల్లె వెలుగు ):**ముస్లిం సమాజానికి తీవ్ర నష్టం జరిగే వక్స్ సవరణ చట్టాన్ని అములు కాకుండా ప్రతి ఒక్కరు ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని, పూర్తిగా రద్దు అయ్యేవరకు ఉద్యమించాలని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ మైనార్టీ నేతలు ఇంటెక్చువల్ వింగ్ డిస్ట్రిక్ట్ ప్రసిడెంట్ రసూల్ ఆజాద్, నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాష, మౌలానా ఇంతియాజ్ అహ్మద్, షఫీ, హాఫీజ్ అబ్దుల్ గఫూర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వక్స్ సవరణ బిల్లుపై వ్యాఖ్యానించారు.ఈ సందరరేగా మౌలానా ఇంతియాజ్ అహ్మద్, రసూల్ ఆజాద్, దేవనగర్ బాష మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం కేంద్రంలోని ఉభయ సభలలో ముస్లిం సమాజానికి తీవ్ర నష్టం కలిగించే వక్స్ సవరణ బిల్లు ప్రవేశపెడితే అందుకు మద్దతుగా టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతు పలకడం ముస్లిం సమాజానికి తీరని ద్రోహం చేయడమన్నారు. ముస్లింల ఓట్లతో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు తమను మోసం చేశారని ముస్లింల శ్రేయస్సు కొరకు అల్లాపేరున దాతలు ఇచ్చిన భూములను కొల్లగొట్టేందుకు నల్లచట్టాలను అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఇది ఆన్యాయం అన్నారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ నేతలు రెండు సభలలో వ్యతిరేక ఓటు వేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వక్స్ సవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లింలకు మద్దతుగా వైఎస్సార్సీపీ ఆద్వర్యంలో నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి నాయకత్వలో గాంధీ చౌక్ నందు మహాధర్నా నిర్వహించి అన్ని పార్టీల మద్దతుతో నిర్వహించారని పేర్కొన్నారు. ముస్లిం అయి ఉండి కూడా మౌలానా ముస్తాక్ అహ్మద్ ముస్లింలకు నష్టం కలుగుతుంటే వక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకించకుండా మద్దతు పలకడం దారుణంగా ఉందన్నారు. నాడు లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక అని అనేక సభలను నిర్వహించారని నేడు అటువంటి ధైర్య ముస్లింలకు ఇవ్వకపోగా నేడు ఆయన టీడీపీ రాజ్యాంగ పరిరక్షణ వేదికకు మద్దతు పలకడం సబబుగా లేదన్నారు. లక్షలాది ఎకరాలను కొల్లగొట్టేందుకు మోడీ చేస్తున్న కుట్రలను ముస్లిం సమాజం ఏకతాటిపైకి వచ్చి తిప్పికొట్టాలని ఉద్యమాన్ని మరింత ఉద్ ృతం చేయాలని వక్స్ సవరణ బిల్లు రద్దు చేసేంత వరకు పోరాడాలని కోరారు



# వడ్డెమాన్ సీఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు



**నందికొట్కూరు ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు )** పాపులను ద్వేషించకు పాపాలను ద్వేషించు అన్న ప్రేమ మూర్తి దైవ కుమారుడు ఏసుక్రీస్తు కు కల్వరిగిరి పై సిలువ వేసిన దినమే శుభ శుక్రవారం అని కర్నూల్ సీఎస్ఐ చర్చి సిస్టర్ లు రాజకుమారి, సౌభాగమ్మ ప్రసంగించారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందరరేగా ప్రత్యేక ప్రార్థనలో వారు మాట్లాడుతూ సిలువలో పలికిన ఏడు మాటలను క్రైస్తవ సోదరులకు బైబిల్ ప్రసంగం నుంచి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి సంఘ పెద్దలు యాట ప్రభాకర్, సగినేల జయపాల్, రాజ గారి స్వాములు, సంఘ కాపరి యాకోబు సంఘస్తులు సగినేల సుబ్బన్న, సగినేల తిరుపాల్, యవనస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని హాస్టల్ వార్డెన్ షేక్ మహమ్మద్ బాసిద్

**రాజుపాలెం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 18** రాజుపాలెం మండలం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గ ృహము ఉదయం 6 గంటలకు రావాల్సిన వార్డెన్ 7:53 టైం అవుతున్న ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా డ్యూటీ నిర్వహిస్తున్న రాజుపాలెం ఎస్సీ హాస్టల్ వార్డెన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు డిమాండ్ . ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో రాజుపాలెం మండలం రూరల్ ప్రాంతమని గ్రామీణ ప్రాంతాల నుండి చాలామంది పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులే ఈ వసతి గ ృహంలో చేరి విద్యను అభ్యసిస్తూ ఉంటారని అటువంటి విద్యార్థులను చిన్నచూపు చూస్తూ తాను ఒక వార్డెన్ అనే సదుద్దేశంతో సరైన సిబ్బందిని మెను పట్టిక హాస్టల్ ఆవరణంలో ఏ గోడ దగ్గర చూసిన రాతపూర్వకంగా మైంటైన్ చేయకుండా కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా మెనూ ప్రకారం ఏ మాత్రం పుడ్డు ఏర్పాటు చేయకుండా ఎప్పుడు పడితే అప్పుడు నియమ నిబంధన పాటించకుండా విధులు నిర్వహిస్తున్నారని, పలుమార్లు విద్యార్థులు ,తల్లిదండ్రులు తోపాటు బాధ్యత గల సామాజిక పౌరులు ప్రశ్నిస్తే మాకు నాయకుల అండ ఉందని ,వ్యంగ్యంగా మాట్లాడుతూ సమస్యను పక్కదారి మళ్లిస్తూ భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దువ్వూరు మండలం నుండి ఇక్కడికి వచ్చినప్పటినుండి ఆయన ఒక్కరోజు కూడా ఏమాత్రం ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా, విద్యార్థుల ప్రమేయం లేకుండానే హాజరు శాతాన్ని పొందపరచుకొని బిల్లులు మాత్రం కచ్చితంగా వసూలు చేసుకుంటూ ఇష్టానుసారంగా వివరిస్తున్నారని , గతంలో నాడు నేడు ఫేస్ 2 కింద హాస్టళ్లకు నిధులు వస్తే దగ్గరుండి పనిచేయనించాల్సిన అధికారి ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ ధనాన్ని పూర్తిగా దుర్వినియం చేయడంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారని నిధులను పక్కదారి మళ్లించారని ఆరోపణలు ఉన్నాయని తక్షణమే నియోజకవర్గ జిల్లా స్థాయి అధికారులు రాజుపాలెం హాస్టల్ వార్డెన్ గారిపై సమగ్ర విచారణ జరిపించి బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఉంటున్న ఈ సాంఘిక సంక్షేమ వసతి గ ృహానికి ఆ శాఖకు సంబంధించిన అధికారిని వార్డెన్ గా నియమించి అసమానతలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో విద్యార్థులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు వేయడానికి ఏమాత్రం వెనకాడబోమ్మన్నారు.



# ఆల్ఫా ఒమేగా మందిర్ లో ఘనంగా గుడ్ ఫ్రైడే

**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు )** ఏప్రిల్ 18 ప్రపంచంలోని క్రైస్తవ మానవాళి అత్యంత పవిత్రంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే ను ఆలాా ఒమేగా మందిర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పాస్టర్ కే. జోసెఫ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని, ఆయన సర్వ మానవాళి పాప విమోచన కొరకు ఈ దినం శిలువపై ప్రాణం విడిచారని, యేసయ్య మరణ బలియాగంను మనం శుభశుక్రవారం గా పిలుచుకుంటామని, తమ సంఘంలోని విశ్వాసులంతా తెల్లని వస్త్రములు ధరించి, సిలువలో యేసుక్రీస్తు పలికిన ఏడు మాటల యొక్క ప్రాముఖ్యతను తమ సంఘంలో విశ్వాసులే ఆ ఏడు మాటల వాక్యములను చదవడం, వివరించడం, ప్రార్థించడం జరిగిందని, విశ్వాసులంతా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారని ఆయన అన్నారు. అనంతరం ఏ ఇమ్మానియేల్ దాస్ గుడ్ ఫ్రైడే పాటల సంగీతాన్ని ఆలపించి అందరినీ అలరింప చేశారు. ఈ కార్యక్రమంలో ఆలాాఒమేగా మినిస్ట్రీస్ సంఘస్తులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు.... భయం గుప్పట్లో గ్రామస్తులు

**లోకనపల్లి సత్య సాయి జిల్లా ఏప్రిల్ 18 పల్లె వెలుగు** దేవుని నమ్మిన వాళ్లు పూజలు చేస్తారు. దయ్యాన్ని నమ్మిన వాళ్లు క్షుద్ర పూజలు చేస్తారు. దేవుని నమ్మని వాళ్ళ సైన్స్ అండ్ టెక్నాలజీని నమ్ముకొని మంచి చేసే వాళ్ళు మంచి చేస్తారు, చెడు చేసే వాళ్ళు చెడు చేస్తారు. ఈ కంప్యూటర్ కాలంలో కూడా క్షుద్ర పూజలు జరుగుతాయి అంటే అవునని చెప్పాలి. నేడు జనాలు సైంటిస్ట్ ల కంటే బాబాలనే గుడ్డిగా నమ్ముతారు. కానీ మూఢ నమ్మకం ఉండకూడదు. ఇక అసలు విషయానికొస్తే, శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజక వర్గం ఎన్ పీ కుంట మండలం, గౌకనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేయడం కలకలం రేపింది. శుక్రవారం పాఠశాలకు సెలవు కావడంతో ఉదయం 11 గంటలకు అటుగా వెళుతున్న గ్రామస్తులు, ఆటలు ఆడుకోవడానికి బడి పిల్లలు గమనించారు. ఆ విషయంపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆందోళనకు గురి అవుతున్నారు.



# గుడుంబా 65 లీటర్ల సీజ్

డోన్, నంద్యాల జిల్లా ప్రోహిషనల్ ఎక్స్చేంజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్యాపిలి మండలం గ్రామాలలో విస్త ృత దాడులు నిర్వహించారు. ఫ్యామిలీ రాచర్ల జలదుర్గం పోలీస్ వారితో కలిసి కార్టన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ఇద్దరు వ్యక్తుల నుండి 65 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేశామని ఎక్స్చేంజ్ సిఐ వరలక్ష్మి తెలిపారు. ఈ దాడులలో సిఐలు వెంకట్రాం రెడ్డి, జయరాం నాయుడు, ఎస్సైలు సోమశేఖర రావు, దౌలత ఖాన్ పాల్గొన్నారు.



# క్రీస్తు మరణించిన రోజు శుభ శుక్రవారం అని పిలుస్తారు

**పల్లె వెలుగు గడివేముల** ఈ రోజు గడివేముల ఏ బి మ్ చర్చిలో శుభశుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందరరేగా స్థానిక సంఘ కాపరి రెవరెండ్ టి. జాషువా మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ లోకంలో ఉన్న ప్రజలందరిని రక్షించుటకు ఈ శుభ శుక్రవారంన కలువరి సిలువలో తన ప్రాణం పెట్టాడని, ఆయన కార్చిన రక్తం వలన ప్రజలందరూ ఈ దినమున రక్షించబడ్డారని తెలియజేశారు. ఆయన కరుణ, త్యాగము మరువలేనివని సూచించారు.జీసస్ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటారు. ప్రార్థనలో గడుపుతారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎం. బాలస్వామి ట్రెజరర్ కె.కిరణ్ మరియు సంఘ పెద్దలు సంఘస్తులు పాల్గొన్నారు



# తిరుమల తిరుపతి దేవస్థానంలో వైసీపీవి చిల్లర రాజకీయాలు.





**నాస్తికులు భూమన ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.**

**ఆర్ కె రోజా విమర్శలు జీవిత జట్కా బండి కొత్త చిత్రంలో నటుల కోసం చూస్తున్నట్లుంది.**

**గత వైసీపీ పాలనలో దేవతలకు, ఆలయాలకు, రథంలకు రక్షణ కరువు**

**పవన్ కళ్యాణ్ కుమారుడు చిన్న పిల్లాడి పై ఆర్ కె రోజా మాటలు ఆమె దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం**

**- టీ టీ డి గోశాలపై భూమన ఆరోపణలు అర్థరహితం**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

ఆళ్లగడ్డప్రతినిధి ఏప్రిల్ 18 పల్లె వెలుగు తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలపై మాజీ ఎమ్మెల్యే, మాజీ టీ టీ డి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం సాయంత్రం అహోబిలం క్షేత్రంలోని మఠంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు. దేవుని మీద నమ్మకం లేని వ్యక్తి, ర్యాడికల్స్ సంస్థల్లో పనిచేస్తూ కొట్లాది మంది ఆరాధ్య దైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని నల్ల రాయి, చెప్పుతో కొడితే ఏ మౌతుందన్న భూమన కరుణాకర్ రెడ్డి కుట్ర రాజకీయాలను టీ టీ డి భక్తులే తిప్పికొట్టాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో రాష్ట్రంలో దేవాలయాలకు, దేవుళ్ళకు, దేవుని భూములకు, దేవుని రథంలకు రక్షణ లేదని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. టీ టీ డి చైర్మన్ గా భూమన పనిచేసిన కాలంలో అనేక అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు ముందు భూమన సమాధానం చెప్పాలని ఎంపీ శబరి డిమాండ్ చేశారు. గోశాల గురించి మాజీ మంత్రి ఆర్ కె రోజా తిరుపతిలో చేసిన హడావిడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు చిన్న పిల్లాడు అని చూడకుండా ఆర్ కె రోజా మాట్లాడడం ఆమె దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని, వైసీపీ కొత్త బతుకు జట్కా చిత్రం కోసం నటులను ఎతుక్కున్నట్లు ఉందని, మహిళగా రోజా ఆలా మాట్లాడడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ప్రజల కోసం, రాష్ట్రాభివ ృద్ధి కోసం మాత్రమే పని చేస్తుందని, వైసీపీ ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## అహోబిలంలో కేంద్ర మంత్రి ప్రహల్లద జోషి ప్రత్యేక పూజలు





**ఆరు నెలల లోపు సోలార్ ఎనర్జీ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాంలి కేంద్ర మంత్రి ప్రహల్లాద జోషి**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 18 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, దేవస్థానం వేద పండితుల బ ృందం ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎగువ దిగువ అహోబిలం క్షేత్రాలలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి , శ్రీ అమ ృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగమంటపంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపా లన్ స్వామి వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం పలికి శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందరరేగా డీఎస్పీ ప్రమోద్ పర్యవేక్షణలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ సోలార్ గ్రీన్ కో ప్రాజెక్టుతెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రాజెక్టును త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని మంత్రి ప్రహల్లాద తెలిపారు అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకోవడం ఈరోజు తనకు ఎంతో ఆనందంగా ఉందని మా ఇంటి దైవం కులదైవమైన లక్ష్మీ నరసింహ స్వామి వారు తమకు ఆరాధ్యదైవమని కరా?టకలోని బీజాపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉందని ఆయన తెలిపారు. అధికారులు టిడిపి నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.





## జొన్నలు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా..



**రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయం ...**

పల్లె వెలుగు వెలుగోడు : రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీలో పండించిన జొన్నలకు సరైన మద్దతు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రహించి జిల్లాకు చెందిన మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి, జిల్లా శాసన సభ్యులతో కలిసి తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుని కలిసి జొన్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దత్తు ధరను పెంచాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించి. క్వింటా రూ.3,371/- పెంచి కొనుగోలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతుల ఇక్కట్లను గుర్తించి తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి అచ్చం నాయుడు గారికి రైతుల పక్షాన క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సివిల్ సప్లైస్ డిఎం రాజు, ఏఓ పవన్, డీసీఎంఎస్ నవీన్, రైతు సేవా కేంద్ర సిబ్బంది, మరియు మండల నాయకులు శేషి రెడ్డి, వంగాల క ృషా?రెడ్డి, అంబాల రామక ృషా?రెడ్డి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ రియాజ్, దేశం నారాయణరెడ్డి తదితరులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



పల్లె వెలుగు కుప్పం ప్రతినిధి ఏప్రిల్ 18 : కుప్పం పట్టణంలో యేసయ్య మందిరం చర్చ్ లో రెవరెండ్ యోనా ఆధ్వర్యంలో శుక్రవారం క్రైస్తవులు ప్రార్థన నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పాటలు ఆలపించారు. దైవ సేవకులు రెవరెండ్ యోనా సిలువలో పలికిన ఏడు మాటలను బైబిల్ ( పరిశుద్ధ గ్రంథం) వాక్య సందేశాన్ని అందించారు. యోనా ప్రసంగిస్తూ... మానవాళి చేసిన పాపాల కోసం ఏసుక్రీస్తు ప్రభువుల వారు సిలువపై తన ప్రాణాన్ని త్యాగం చేసిన రోజే గుడ్ ఫ్రైడే అని అన్నారు. గుడ్ ఫ్రైడే ఆరాధనలో యేసయ్య మందిరం చర్చ్ విశ్వాసులు, యవనస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటీ స్వామిదేవాలయంలో తిరుచ్చి వేడుకలు.



బేతంచెర్ల ఏప్రిల్ 18( పల్లె వెలుగు ). నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష?వ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ఘన మద్దులేటీ స్వామి ఆలయంలో ఉప కమిషనర్ %ౖ% శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయకార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆలయ అర్చక బ ృందం, వేద మంత్రో చ్చరణము లతో, మంగళ వాయిద్యాలతో ఆలయ సిబ్బంది, భక్తులతో కలిసి శుక్రవారం తిరుచ్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బి కే యస్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన పుల్లయ్య




బుక్కరాయసముద్రం అనంతపురం జిల్లా ఏప్రిల్ 18 పల్లె వెలుగు దినపత్రిక ప్రతినిధి సముద్రం మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శుక్రవారం తనను బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ వి ఆర్ కు వెళ్లడంతో ఆయన స్థానంలో తనను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. బుక్కరాయసముద్రంలో పెట్ట వ్యతిరేక కార్యకర్తలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ప్రజలు ఏదైనా సమస్యలను తన ద ృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరించడానికి చేస్తానని పత్రికా ముఖంగా తెలియజేశారు.

## 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ స్వప్నాన్ని సహకారం చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు



మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి: ఈరోజు ఆదోని పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మీడియా సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు బి ఉషా రాజుగారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాదిగ మరియు ఉప కులాల 30 సంవత్సరాల మందక ృష? ఎమ్మార్పీఎస్ సుదీర పోరాటానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పచ్చ జెండా ఊపుతూ ముసాయిదా ఆర్డినేన్స్ ను ఆమోదించిన గవర్నర్ ఉత్తర్వులు విడుదల చేసిన న్యాయశాఖ అని వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం అనునిత్యం క ృషి చేసిందని దళితుల అభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తెచ్చిందని వారు తెలియపరిచారు ఈ సందరరేగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆసుపత్రి పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి :జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి





భీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 18 పల్లె వెలుగు రోగులకు మెరుగైన చికిత్సను అందించడంతోపాటు, ఆస్పత్రి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు శుక్రవారం భీమవరం ఏరియా హాస్పటల్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీచేసి, హాస్పటల్ పరిసరాలు పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు నిర్వహణలో ఎటువంటి అలసత్వం ఉన్న సహించేది లేదని హెచ్చరించారు. పేషెంట్లకు అందుతున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు. ఆహారం ఎలా ఉంటుంది ఉదయం టిఫిన్ మధ్యాహ్నం, రాత్రి భోజనం సదుపాయాలు ఎలా ఉన్నాయి అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్లు చేసిన తరువాత డాక్టర్లు అందించే వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి. ప్రతిరోజు వచ్చి మిమ్మల్ని చెకప్ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఓపి, జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్, ఆపరేషన్లు చేసిన తర్వాత పేషెంట్లు ఉండే రూములు, లేబరేటరీ, ఎమర్జెన్సీ వార్డు, డెలివరీలు చేసే రూములు, పరిశీలించారు. హస్పటల్ లో ఉన్న ప్రతి ప్రదేశము పరిశుభ్రముగా ఉండాలని ఎటువంటి అశుభ్రత లేకుండా చూడాలని, టాయిలెట్స్ రూములు ప్రతి రోజు క్లీన్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందరరేలో డా.జి మాధవి కళ్యాణి, ఆర్.ఎం కె.ప్రవీణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది,ఉన్నారు

# తణుకు పట్టణ పార్కుల అభివృద్ధికి దాతల సహకారం అవసరం: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**తణుకు: చీఫ్ బ్యూరోఏప్రిల్ 18, పల్లె వెలుగు** తణుకు పట్టణంలోని పార్కుల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, దాతలు సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు శుక్రవారం తణుకు పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన పి-4 లక్ష్యంగా ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం భాగంగా పార్కుల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాక ృష? ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తణుకు పట్టణంలో పారిశ్రామికవేత్తలు, దాతలు పట్టణంలో పార్కులు, బస్ షెల్టర్స్, ప్రభుత్వ సంక్షేమ వసతి గ ృహాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. తణుకు పారిశ్రామికవేత్తలు, దాతలు ఎంతో చైతన్యతులని, సమాజాభివ ృద్ధికి తమ వంతు సహకారం అందించడానికి ముందు ఉంటారనేది అందరికీ తెలిసిందేనన్నారు. ఇటీవల కాలంలో దాతలు, పారిశ్రామికవేత్తల సహకారంతో భీమవరం పట్టణంలో చేపట్టిన వివిధ అభివ ృద్ధి పనులపై సభలో వివరించారు. ప్రముఖంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కాస్మోపాలిటిన్ క్లబ్, భీమవరం హాస్పిటల్స్, లైన్స్ క్లబ్ తదితర దాతల సహకారం మరువలేనిదన్నారు. ఇతర దాతల సహకారంతో చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇప్పటికే చేపట్టిన పనులు దాదాపు గత మాసం తణుకు పట్టణ పర్యటనలో కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారన్నారు. వారి లక్ష్యాలు, ఆకాంక్షలకు అనుగుణంగా సమాజాభివ ృద్ధికి మనమందరం సహాయ సహకారాలను అందించి లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీరందరూ మీ తణుకు పట్టణం అభివ ృద్ధికి కంకణబద్ధులై ఆర్థిక సహాయాన్ని అందిస్తూ క ృషి చేయాలని కోరారు. పట్టణంలోని పార్కులు, బస్సు షెల్టర్స్, ప్రభుత్వ వసతి గ ృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఒక అవగాహన కలుగుతుందని, అ దిశగా ఆలోచన చేయాలన్నారు. ముఖ్యంగా పార్కులలో వాకింగ్ ట్రాక్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఆట స్థలాలు గుర్తించి వాటిలో కబాడీ, బ్యాట్మెంటన్, వాలీబాల్ ఆటలు ఆడే విధంగా తీర్చిదిద్దితే విద్యార్థులకు ఆటలపై మక్కువ ఏర్పడుతుందన్నారు. మీరు చేపట్టదలుచుకున్న పనుల వివరాలను మున్సిపల్ కమిషనర్ కు తెలియజేస్తే, ఆ మేరకు పట్టణాభివ ృద్ధికి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారుచేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాక ృష? మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పి-4 కార్యక్రమంలో భాగంగా సంపన్నులు సహకారం, భాగస్వామ్యంతో సమాజంలోని అట్టడుగు వర్గాల అభివ ృద్ధి కోసం క ృషి చేయాలన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా మనం అందరు క ృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తణుకు పట్టణ సుందరీకరణ, పార్కుల అభివ పూర్తికావచ్చాయని, కొన్నింటిని ప్రారంభించడం జరిగిందని కూడా తెలిపారు. ప్రభుత్వం ఒక్కటే అన్ని అభివ ృద్ధి కార్యక్రమాలు చేయాలంటే సాధ్యం అయ్యే పని కాదని దీనికి దాతల సహకారం కూడా ఎంతో అవసరమని ఉన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి పి-4 విధానంలో అన్ని విధాల అభివ ృద్ధిని కాంక్షిస్తున్నారని, ృద్ధిని గత నెలలో ముఖ్యమంత్రి తణుకు పర్యటన సందరరేగా ప్రస్తావించడం జరిగిందన్నారు. రామన్న రెండు, మూడు నెలల్లో పట్టణంలోని పార్కుల అభివ ృద్ధికి పక్కా ప్రణాళికలను సిద్ధం చేయడం జరుగుచున్నదన్నారు. ఈ సందరరేగా పట్టణంలోని పారిశ్రామికవేత్తలు, దాతలు, ఎన్ ఆర్ ఐ లు తమ వంతు సహకారం అందించి పట్టణ అభివ ృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఇప్పటికే పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించామన్నారు. పార్కులు అభివ ృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టి పట్టణంలో మార్పు తీసుకురావాలనేదే నా ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి స్వరా?ంధ్ర లక్ష్యసాధనకు పారిశ్రామిక వేత్తలు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. తొలిత మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్ తణుకు మున్సిపల్ పరిధిలో అభివ ృద్ధి చేయనున్న రెడ్డి అండ్ రెడ్డి లేఅవుట్, శ్రీ కుమార్ లేఅవుట్ వన్, తేతలి వీరరాఘవులు రెడ్డి లేఅవుట్ ఓపెన్ స్పేస్, కరుటూరి రంగారావు నగర్ లేఅవుట్, 17వ వార్డు మాంటిసోరి స్కూల్ వద్ద, యూ పి హెచ్ సి బ్యాక్ సైడ్, పైడిపర్రు చెరువు, రజకుల చెరువు, అరుంధతీయుల చెరువు, జనగం చెరువు, తదితర ప్రాంతాల్లో చేపట్టబోయే పార్కుల అభివ ృద్ధి, ఓపెన్ జిమ్, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ వర్క్, షటిల్, బ్యాట్మెంటన్, కబాడీ కోర్ట్ లు ఏర్పాటు పనులు, వాటి అంచనా వ్యయంపై సమావేశంలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఆంధ్ర షుగర్స్ జి.ఎం ఏ.సాంబశివరావు, అక్కమాంబ టెక్స్టైల్స్ లిమిటెడ్ ప్రతినిధులు ఎన్.కే మొహిద్దిన్, కే.రామక ృష?, ఎన్.కె మెరైన్స్ ప్రతినిధి వి.శ్రీనివాస్, జి.రాజేష్, దేవి సీఫుడ్స్ ప్రతినిధులు ఎన్.శివకుమార్, వై.కళ్యాణ్, ప్లటస్ టెక్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు సిహెచ్ ఫణింద్ర, ఎం.వెంకట్ రాజు, తదితరుల పాల్గొన్నారు.



## షాపుల నిర్వాహకులు రోడ్ల పక్కన కూడలిలో చెత్త వేస్తే చర్యలు తప్పవు



### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 18. పల్లె వెలుగు** షాపులు నిర్వాహకులు రోడ్ల పక్కన, రోడ్ల కూడలిలో చెత్త వేస్తే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి భీమవరం పట్టణంలో పలు ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలో ప్రభుత్వ ఏరియా హస్పటల్, కోర్టు ప్రాంతంలో రోడ్డు పక్కన కొబ్బరి బొండాలు, తాటి ముంజలు అమ్మే వారిని పలు ప్రశ్నలు అడిగారు. వీటిని వాడిన తరువాత వేస్ట్ అంతా ఎక్కడ వేస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాగులను వాడుతున్నారా, ప్లాస్టిక్ వాడకం నిషేధించడం జరిగినది ఎవరి దగ్గరైనా ప్లాస్టిక్ కవర్లో ఉన్న ప్లాస్టిక్ వాడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొబ్బరి బొండాలు, తాటి ముంజలు రద్దును ఒక చోట ఉంచటం జరుగుతుందని వాటిని పాలకొల్లు ఏరియా నుండి వచ్చి మా వద్ద కొనుక్కుని వెళ్తారని వారు బదులు ఇచ్చారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా బ్రాహ్మణ్ అసోసియేషన్ సత్రం వద్ద కాళీ ప్రదేశమును పరిశీలించారు. ఎటువంటి చెత్తను వేయకుండా బోర్డును పెట్టాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. మావుళ్ళమ్మ గుడి వద్ద, కొత్త బస్టాండ్, మారుతి థియేటర్ ప్రాంతములో పర్యటించారు. అక్కడ చెరుకు రసం



అమ్మేవారిని, షాపులు, టెంపుల్ నిర్వాహకులు వేస్తున్న చెత్తను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడ స్థానికంగా ఉన్న షాపులు వారు ఎవరైనా చెత్త వేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వినియోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకూడదని అన్నారు. ఈ ప్రాంతాలలో చెత్త నిషేధ బోర్డులు పెట్టి తరచూ పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ అధికారులను, సిబ్బందిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందరరేలో మున్సిపల్ అసిస్టెంట్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, మేస్త్రిలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బైక్ ర్యాలీ కి బయలుదేరిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ములుగు జిల్లా ప్రతినిధి పల్లె వెలుగు )ఏప్రిల్ 18** ఈరోజు అనగా తేది : 18-04-2025 శుక్రవారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా వెంకటపూర్ మండల కేంద్రంలో భూ భారతి చట్టం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రీ వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవ శ్రీమతి దనసరి అనసూయ సీతక్క , దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ మరియు ఉమ్మడి జిల్లా ల ఎమ్మెల్యే లు వివిధ అధ్యక్షులు, నేతలు హాజరవుతున్నా ఈ కార్యక్రమం ములుగు గట్టమ్మ తల్లి ఆలయం నుంచి వెంకటపూర్ మండలం వరకు బైక్ ర్యాలీ కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బయలుదేరిన మంగపేట మండల నాయకులు ఈ కార్యక్రమం లో... రాష్ట్ర,జిల్లా నియోజక వర్గ,బ్లాక్ కాంగ్రెస్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.....



## హంగు ఆరాటోలు కాదు.. ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించండి.

**వైద్యుల నిర్లక్ష్యంతో పసిపాప చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించారా?**

**అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు భరోసా ఇచ్చారా?**

**ఇటీవల పురుగుల మందు తాగి చనిపోయిన యాలం నరసింహారావు కుటుంబానికి ఆర్థిక సాయం అందించారా?**

**రీల్స్ చేయడం కాదు..రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయండి**

**ఆరు గ్యారెంటీ లతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.**

**సన్న వడ్లకు బోనస్ బోగస్ అయింది.**

**బడే నాగజ్యోతి గారు**

**మాజీ జెడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్**

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 18 పల్లె వెలుగు )**

ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ హంగు ఆరాటోలు చేయడం కాదు ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శిస్తే మంత్రికి తెలుస్తుందని, వైద్యుల నిర్లక్ష్యం కారణంగా పసిపాప చనిపోతే వైద్యుల మీద చర్య తీసుకున్నారా? ఆ కుటుంబాన్నైనా పరామర్శించారా? మంత్రిగారు ములుగు నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచిన నీవు ఇక్కడి ప్రజలను పట్టించుకున్నావా? భూ భారతి తో మరో డ్రామా తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు.

అకాల వర్షం కారణంగా మొక్కజొన్న, వరి, మిర్చి భారీగా నష్టపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని వారికి భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వడగండ్ల వర్షం కారణంగా ఇల్లు కూలిపోయిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని బడే నాగజ్యోతి గారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, గొర్రె సమ్మయ్య, వాంకుడోత్ రాందాసు, చంటి, రాజు, తదితరులు పాల్గొన్నారు



## బుజనూరు గ్రామంలో పిడుగుపాటుకు పశుగ్రాసం దగ్ధం.

### 20 ఎకరాల పశుగ్రాసం దగ్ధం 2 లక్షల మేర రైతుకు నష్టం.





**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల బుజనూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం గాలి వాన బీభత్సం రావడంతో మెరుపులతో తేలిక పాటి వర్షం ఉరుములు మెరుపులు పిడుగులు భారీ శబ్దాలతో గ్రామ సమీపంలో ఉన్న రైతు పశువుల మేత కోసం ఉంచిన పశుగ్రాసం మీద పిడుగు పడి సుమారు రెండు లక్షల మీరు ఆస్తి నష్టం జరిగినట్లు రైతు అలిభాష తండ్రి- అజిసుమీయా తెలిపారు. ఈ మంటల్లో రైతుకు సంబంధించిన సుమారు 10ఎకరాలు - వరి గడ్డి, 7ఎకరాలు - సొప్ప, 3ఎకరాలు - మినుము పొట్టు, పశుగ్రాసం పిడుగు పడి కాలిపోయింది, మంటలు అదుపు చేసేందుకు అగ్నిమాపక యంత్రం ( ఫైర్ ఇంజన్ )వచ్చిన అప్పటికె సుమారు కాలి బూడిద అయిపోయిందని రైతు గ్రామస్తులు తెలియజేశారు,ఎలాగైనా ఈ రైతుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## దర్భగూడెం విచారణలో ఆర్ సి ఎం చర్చ్ ఆధ్వర్యంలో పశ్చాత్తాప పరిశుద్ధ సిలువ మార్గము.



**జీలుగుమిల్లి చీఫ్ బ్యూరోఏప్రిల్ 18 పల్లె వెలుగు** మానవులు చేసిన పాపముల కొరకై ఏసుప్రభువు కొరడాలతో దెబ్బలు తిని ఎన్నో బాధలు అనుభవిస్తూ సిలువ మ్రానిపై సిలువ వేయడం జరిగింది. గుడ్ ఫ్రైడే సందరరేగా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దరగూడెం గ్రామంలో శుక్రవారం ఆర్ సి ఎం చర్చ్ గురువులు అంతయ్య సహాయ గురువులు హ ృదయ రాజ్ సంఘ పెద్దల ఆధ్వర్యంలో మానవులు చేసిన పాపముల కొరకే పాప విముక్తి కావాలని విచారణ పురవీధులలో సిలువను మ్రోసుకొని పశ్చాత్తాప ప్రార్థనలు చేస్తూ జపమాలను జపిస్తూ సిలువ మార్గాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా విచారణ గురువులు ఫాదర్ అంతయ్య మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే అంటే సరైన అర్థం తెలియక చాలామంది పండగలా భావిస్తారని ఇందుకు కారణం ఆ పదంలో 'గుడ్' అంటే శుభం అని ఉండటమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడ్ అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టాడని ఏసుప్రభువు ను సిలువపై వ్రేలాడదీశారని ఈ రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారని యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారని క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటూ ప్రార్థనలు చేస్తారని తెలిపారు. శుభ శుక్రవారంలో ఏదో మంచి ఉందని చాలా మంది భావిస్తారని కొందరు యేసు ప్రభువు సమస్త మానవాళి చేసిన పాపాలకు తన ప్రాణాలు అర్పించి పునరుత్థానుడై పునర్జన్మను పొందాడని తెలిపారు. ఈస్టర్ ముందు వచ్చే శుక్రవారం రోజున గుడ్ ఫ్రైడే జరుపుకోవడం ఆనవాయితీగా క్రైస్తవ విశ్వాసులు భావిస్తారని ప్రార్థనలు చేస్తారని గుడ్ ఫ్రైడే రోజున మొదటగా సిలువ మార్గం రెండవది గా ప్రభువు సిలువ శుక్రవారం ఆరాధన మూడవది గా దివ్య సప్రసాద్ ఆరాధన ఈ ముఖ్యమైన ప్రవచనాలను ప్రజలకు విశ్వాసులకు తెలిపారు. ఏసుప్రభువు మానవులకు అదుతేలు చేయడానికి లోకానికి వచ్చారని మరణించి పునరుత్థానుడై పునర్జన్మను పొందాడని తెలిపారు. ఈ పరిశుద్ధ సిలువ మార్గంలో విచారణలో ఉన్న క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిలువ మార్గంలో పాల్గొన్న విశ్వాసులకు విచారణ గురువులు సంఘ పెద్దలు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయగా యూత్ సభ్యులు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేశారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలం ఏప్రిల్ 18 (పల్లె వెలుగు)**లోక కల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి (18.04.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రక ృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రక ృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతురుజోలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కరా?భరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామ ృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చన ను నిర్వహించబడ్డాయి.



# సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా ఉమ్మడి అనంతపురం

**మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, రవికుమార్, సత్యకుమార్ యాదవ్**
**జగన్ వి డైవర్షన్ రాజకీయాలు**
**అవినీతి బాగోతాలు బయట పడుతుండడంతో వైసీపీలో కలవరం**
**అందుకే టీటీడీ గోశాలపై తప్పుడు ప్రచారాలు**
**గత పాలనలో అవినీతిని బయటకు తీస్తున్నాం...**
**దోషులను చట్టం ముందు నిలబెట్టి తీరుతాం.. : మంత్రుల ఫైర్**
**పార్టీ అంతర్గ సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి అనగాని**
**చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత**
**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి**
**మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్ యాదవ్**

మడకశిర చీఫ్ బ్యూరో ఏప్రిల్ 18 పల్లె వెలుగు ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేయనున్నారని మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తమ అవినీతి బాగోతాలు బట్టబయలవుతున్నాయనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టంచేశారు. మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామితో కలిసి మాట్లాడారు. ముందుగా జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయం తెలుసుకుని, డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారన్నారు. వైసీపీ నాయకులకు హిందూత్వం మీద నమ్మకం లేదన్నారు. టీటీడీలో వైసీపీ నాయకులు టిక్కెట్ల విక్రయాల అక్రమాలను కూడా బయటకు తీస్తామన్నారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ చేశామని, గో సంరక్షణ భేషుగ్గా ఉందని అందరూ కితాబునిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థల్లో జరిగిన అవినీతిని వెలికితీయనున్నట్లు ఇన్చార్జి మంత్రి అనగాని స్పష్టంచేశారు.

**చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత** రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సవిత తెలిపారు కర్నాటక బోర్డర్ లోఉన్న మడకశిర అభివృద్ధికి ఇటీవల సీఎ చంద్రబాబు వరాలు కురిపించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి అనంతరం జిల్లా అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో ఇష్టమన్నారు. ఈరోజు సాగునీరు, తాగునీరు అందుతున్నాయంటే అందుకు కారణం సీఎంచంద్రబాబునాయుడేనన్నారు. 2019-24లో గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించారని, కియా మోటారు పరిశ్రమను తీసుకొచ్చారని తెలిపారు. హెచ్ఎన్ఎస్ కాలువ కోసం సీఎం చంద్రబాబుతోనూ, లోకేశ్ తోనూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిప్పేస్వామి తరుచూ మాట్లాడుతున్నారన్నారు. మడకశిరలోని చివరి ఎకరాకు కూడా సాగు నీరందిస్తామన్నారు. మడకశిరలో సాగవుతున్న ఒక్క పంటను దృష్టిలో పెట్టుకుని, ఒక్క ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపిన విషయాన్నిమంత్రి గుర్తుచేశారు. మరికొన్నిపరిశ్రమలు కూడా తీసుకురాబోతున్నారన్నారు. సత్యసాయి జిల్లాలో అత్యధికంగా అభివృద్ధి జరుగుతున్న నియోజక వర్గం మడకశిర అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు .... మంత్రులు, ఎంపీలను కలిసి నిధులు ఎక్కువగా రాబట్టుకుని, నియోజకవర్గంలో అభివృద్ధికి విశేష కృషిచేస్తూ మడకశిర రూపురేఖలు మార్చుతున్నారని కొనియాడారు. సూర్య ఘర్ కింద సోలార్ నిధులు ఎక్కువగా తీసుకొస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అని తెలిపారు. మడకశిరలోని ఎంజేపీ స్కూల్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి** రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, మడకశిరలో విద్యుత్ సమస్యను దృష్టిలోపెట్టుకుని, నియోజక వర్గంలో కొత్తగా మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు నిర?యించామన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా చేస్తోందన్నారు. విద్యుత్ సమస్యలను తమ శాఖాధికారులు తక్షణమే స్పందించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మడకశిరలో సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కనెక్షన్లు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పది వేల కనెక్షన్ మంజూరుచేశామన్నారు. లబ్ధిదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు ఉదయం పూట తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల పక్కన సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, ఇందుకోసం టెండర్లు సైతం పిలిచామని మంత్రి తెలిపారు. గడిచిన అయిదేళ్లు సోలార్ ప్లాంట్లు పెట్టేవారిని అప్పటి ప్రభుత్వం తరమేసిందన్నారు. దీనివల్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ వెనకబడిపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాకతో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. దేశంలోనే రాయలసీమను సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అనుకూల ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. మడకశిరతో పాటు సత్యసాయి జిల్లా అభివృద్ధికి తమ శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

**మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్ యాదవ్** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మడకశిర నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో పాటు మరో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు భూమి పూజ చేయడం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధి కలిగిన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎమ్మెస్ రాజు చేసిన పోరాటం అభినందనీయమన్నారు. మందకృష? మాదిగ వలే యావత్తు మాదిగ సమాజం ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మడకశిరలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంతో 24 గంటలూ సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా కుటీర పరిశ్రమలతో ఎంతో మేలు కలుగుతుందన్నారు. సూర్యఘర్ పథకం వల్ల వినియోగదారుడిగా ఉన్న సామాన్యుడు విద్యుత్ ఉత్పత్తిదారుడిగా అవకాశం కలుగుతుందన్నారు. మిగులు విద్యుత్ ను యూనిట్ రూ.2.09 పైసలకు ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశముందన్నారు. మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ ఏర్పాటుకు ఎక్కువ లీజుతో భూసేకరణ చేయనున్నామన్నారు. దీనివల్ల రైతుల జీవితాల్లో వెలుగురావడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాలు లభించనున్నాయన్నారు. ఉమ్మడి



అనంతపురం జిల్లా అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.%% జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర?యించారన్నారు.

**ప్రజల దృష్టిని మరల్చడానికే గోశాల అంశం** తమ అవినీతి బాగోతాలు బయటకొస్తున్నాయని గ్రహించిన ప్రజల దృష్టిని మళ్లించడానికి సున్నితమైన టీటీడీ గోశాలను వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు వివేకా హత్య కేసులో 3, 4 ఇంచుల గాయాలున్నా గుండెపోటుతో రాజకీయం చేశారన్నారు. కోడికత్తి ఘటన విషయంలోనూ ఇలాగే డ్రామాలు ఆడారన్నారు. తాజాగా వైసీపీ నాయకుల అవినీతి, మద్యం అమ్మకాల్లో మింగేసిన వేల కోట్ల రూపాయలపై సిట్ ముందుకు విచారణకు రావాల్సి వస్తోందన్నారు. అదే సమయంలో తమ ప్రభుత్వం కూడా వైసీపీ నాయకుల అవినీతి బాగోతాన్ని సిట్ ద్వారా బయటకు తీసుకొస్తున్నామన్నారు. అభివృద్ధి మీద, ప్రజా సంక్షేమం వారు మాట్లాడానికి ఏమీలేదన్నారు. అబద్ధపు, అసత్య ప్రచారాలు చేస్తూ, తమ రోత పత్రికలో రోత రాతలు రాస్తూ ప్రజల దృష్టికి మరల్చడానికి గోశాల డ్రామా అని అన్నారు. గత నాలుగు నెలలో వయస్సు మీరడం వల్ల గత నాలుగు నెలలో 44 గోవులు మరణించడడం వాస్తవమేన్నారు. ఆరు నెలలకు వైసీపీ హయాంలో 79 గోవులు మరణించాయని, ఆనాడు తమ కూటమి నాయకులు రాజకీయం చేయని విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. హిందూత్వం మీద, హైంధవ మతం మీద నమ్మకంలేని వారు, అధికారం అడ్డం పెట్టుకుని వందల కోట్లు దోచేసిన వారు, టీటీడీ అమ్మేయాలని ప్రయత్నించిన వారు ఇవాళ గోశాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ఏనాడైనా సతీసమేతంగా టీటీడీ బ్రహ్మోత్సవాలకు వెళ్లారా..? అని మంత్రి సత్యకుమార్ యాదవ్ నిలదీశారు. భూమన కరుణాకరరెడ్డి తనయుడు ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడానికి ఫ్యాక్టరీని తయారు చేశాడన్నారు. భూమన తనయుడి ఎన్నికల అక్రమాలుబయటకొస్తున్నాయని, ఈ డ్రామాకు తెరతీశారని మండిపడ్డారు. భవిష్యత్తులో తన తనయుడు అరెస్టు చేస్తే...కూటమి ప్రభుత్వం తమపై కక్షసాధింపు చర్యలు దిగుతోందని చెప్పడానికి భూమన కరుణాకరరెడ్డి కిందా మీద పడుతున్నారన్నారు. ఆవుల మృతిపై ఆయన చిత్తశుద్ధి ఉంటే గోశాల సందర్శనకు ఎందుకు వెళ్లలేదని, ఇంటి దగ్గర ఉండి ఎందుకు ధర్నాలు చేశారని నిలదీశారు. ప్రజలకు సంబంధించిన విషయాలపై ఏనాడైనా పోరాడారా..? అని ప్రశ్నించారు. రక్షణ కల్పిస్తామని ఎస్పీ చెప్పినా కూడా గోశాలకుపోలేదని, ప్రజలు వాళ్ల డ్రామాలు గుర్తించారని అన్నారు. కల్తీ మద్యంలో భాగస్వామ్యులందరూ శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భూ భారతి పోర్టల్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు





రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. వెంకటాపూర్ మండలానికి చెందిన

రైతు మొగిలి మాట్లాడుతూ గతంలోని పాలకులు ఏర్పాటు చేసిన ధరిణి తో అనేక ఇబ్బందులకు గురయ్యామని, తమభూమి తమ పేరు మీదికి మార్చుకోవడానికి చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో తమ ఇబ్బందులు తొలిగిపోయే అవకాశం ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు.

**తైనేని సరోజన.** తమ పేరు మీదికి తమ భూమిని మార్చాలని కోరుతూ గత పది సంవత్సరాలుగా అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదని మరో మహిళ రైతు తైనేని సరోజినీ ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో సాదా బైనమా ద్వారా పత్రాలు ఇచ్చినప్పటికీ ధరణి పోర్టల్ లో పేరు నమోదు కాకపోవడంతో రైతుబంధు అందలేదని, బ్యాంకులవారు రుణాలు ఇవ్వలేదని అన్నారు. తన ఇబ్బందులను గుర్తించి నూతన భూ భారతి లో పట్టా అందజేయాలని కోరారు.

**పర్వతాలు...** తాను సాగు చేసుకుంటున్న భూమిలో పలు రకాల పంటలు పండిస్తున్నప్పటికీ నేటి వరకు తన పేరుపై పట్టా కాలేదని మరో రైతు పర్వతాలు తెలిపారు. తాను మోకాపై ఉన్నప్పటికీ ఇతరుల పేరుపై భూమి ఉందని, ఇప్పటికైనా తన పేరుపై పట్టా చేయాలని కోరారు. మంతులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి ధనసరి అనసూయ సీతక్క గారికి గజమాల తో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 2000 వేల బైక్ లతో గట్టమ్మ నుండి వెంకటాపూర్ మీదుగా సాగిన బైక్ ర్యాలీ

## వరంగల్ సభకు కార్యకర్తలు భారీగా తరలి రావాలి

### సీనియర్ నాయకులు జంగిలి ప్రసాద్

### యువ నాయకులు సిర్సనగండ్ల శేఖర్



వెల్దండ ఏప్రిల్ 18 : బిఆర్ఎస్ పార్టీ ఆవిరభవించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో తలపెట్టిన బహిరంగ సభకు ప్రతి ఒక్కరు కదలి రావాలని వెల్దండ మండలంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగలి ప్రసాద్,యువ నాయకులు సిరసనగండ్ల శేఖర్ భారీగా పెద్ద ఎత్తున కదలి రావాలని మాట్లాడడం జరిగింది .అంతేకాకుండా పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ఎల్కతుర్తి సభ జనసంద్రంగా మారాలన్నారు .రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వదిలి పెట్టేది లేదని అన్నారు. హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే తమపై కేసులు చేస్తున్నారని, ఎన్ని కేసులు పెట్టిన ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు పోరాటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే ప్రజల నుంచి భారీ వ్యతిరేకతను మూట గట్టుకుందన్నారు. బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసి ప్రభుత్వ పతనానికి పునాదిరాయి వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాల పట్ల రాష్ట్ర ప్రజలు విరక్తి చెంది ఉన్నారని, రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ దే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగలి ప్రసాద్, సిరసనగండ్ల శేఖర్, జోగు రవికుమార్, బిట్టి సైదులు, కూన భాస్కర్, బిట్టి వెంకటేష్, కొప్పు నరసింహ, బిట్టి గోపాల్, గోరటి రాజు తదితరులు పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కట్ట అనిల్ కుమార్ కుమార్తె జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగిలి ప్రసాద్, యువ నాయకులు సిర్సనగండ్ల శేఖర్,దండు జగన్, బిట్టి సైదులు,బిట్టి చంద్రశేఖర్,బిట్టి వెంకటేష్, బిట్టి గోపాల్, కొప్పు నరసింహ, పబ్బతి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి.

**పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం.**
**అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు.**
**త్వరలో భూభారతి టోల్‌ఫ్రీ నెంబర్.**
**గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు.**
**ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి.**
**ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది.**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్ (రామప్ప )ఏప్రిల్ 18 పల్లె వెలుగు గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ – బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష? రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. .

గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర?, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అన్నారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

**మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ** భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా



ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

**మంత్రి సీతక్క మాట్లాడుతూ...**

తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం.రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం.పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు.







# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.





## నాణ్యత ప్రమాణాలు పాటించి మద్ధతు ధరతో పాటు బోనస్ పొందాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంఎల్ఏ

**కేసముద్రం, ఏప్రిల్ 18 పల్లె వెలుగు** ప్రజా సంక్షేమం కోసమే ప్రజాప్రభుత్వం పని చేస్తుందని మహబూబాబాద్ ఎంఎల్ఏ డా. భూక్య మురళీ నాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం, ధనసరి ఆధ్వర్యంలో మహమూద్ పట్నం, ఉప్పరపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన యాసంగి 2024-25 పంట సీజన్ కు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.భూక్య మురళి నాయక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఛైర్మన్ ల ధీకొండ వెంకన్న, మర్రి రంగారావు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సన్న వరి ధాన్యానికి ఒక క్వింటాకు రూ.2320 లతో పాటు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని, రైతు సోదరులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వరి ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వ మద్దతుతో పాటు బోనస్ ను పొందాలని కోరారు. దొడ్డు వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలకు కనీస మద్దతు ధర రూ.2300 గా నిర?యించిందన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని వచ్చే ముందు రైతుల పంట క్షేత్రాల వద్ద ధాన్యాన్ని ఆరబోసుకొని మట్టి పెల్లలు, చెత్త చెదారం, తాలు లేకుండా 17 శాతం లోపు తేమశాతం వచ్చే విధంగా చూసుకొని కొనుగోలు సెంటర్ కు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని ద ృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ షీట్స్, ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ కేసముద్రం, ధన్నసరి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి బి.వెంకన్న, డిటి ఎర్రయ్య, పిఏసిఎస్ సీఈఓలు గోపాల మల్లారెడ్డి, ఎల్లయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి రవివర్మ, ఆయా సంఘాల డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, సిబ్బంది, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# క్రియాశీలక సభ్యులతో ముఖ్య కార్యకర్తల సమావేశం



వెల్దండ మండలంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ క ృష? గౌడ్, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీల సభ్యత్వం విషయంపై అలాగే ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి చర్చించడం జరిగింది రేపు రానున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎంపిటిసి ఎన్నికల గురించి మాట్లాడడం జరిగింది,రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ వెల్దండ మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. బిజెపి పార్టీ నాయకులు నిరంతరం ప్రజలలో ఉండే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ఇచ్చిన కార్యక్రమములు చేస్తూ ఉంటేనే పార్టీ గుర్తించే రానన్న రోజుల్లో పార్టీకి మంచి పేరు వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి,శశిధర్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, రంగరాతి శ్రీశైలంముదిరాజ్, దశరథం, దూల్ల పెద్దయ్య,బాలస్వామి, దేవేందర్ రెడ్డి ,దేవేందర్ ముదిరాజ్ ,సంపంగి అనిల్ ,కొమ్ము ఆంజనేయులు పాల్గొన్నారు

# పిఆర్టియు కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం.



**కేసముద్రం, ఏప్రిల్ 18 పల్లె వెలుగు ):** శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డి సేవా సంఘం ఫంక్షన్ హాల్ లో పిఆర్టియు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పొదిల వెంకటరెడ్డి అధ్యక్షతన ఇటీవల పదవి విరమణ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల పదవి విరమణ పొందిన కే.జగన్ మోహన్ రెడ్డి, సోమిరెడ్డి, పదోన్నతి పొందిన బండారు నరేందర్, బిల్లెపెల్లి లక్ష్మయ్య, తుమికి వినోద్ రాజు, రుద్రపాటి రాజయ్య, కుర్న హరినాథ్, బానోత్ వాగ్య, కొప్పుల శంకర్, చిలక నాగయ్య, మార్గం శ్రీనివాస్, మార్కండేయ లకు పిఆర్టియు కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగనబోయిన వెంకటేశ్వర్లు, కోశాధికారి వెలమల భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి బండారు హరిక ృష?, పిఆర్టియు మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్, బీరం జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్టీ తెగలలో వర్గీకరణకై కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు )**

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నిన్న రాత్రి ఇల్లందులో బహిరంగ సభ. షెడ్యూలు తెగలలో ఉన్న 33 తెగలకు విద్యా ఉద్యోగ సంక్షేమ ఉపాధి రాజకీయ రంగాలలో సమ,సమ న్యాయం సామాజిక న్యాయం అమలుకు ఎస్ టి లను ఏబీసీడీ లుగా వర్గీకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్టీ తెగలలో వర్గీకరణకై కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ తో తుడుం దెబ్బ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందరన్న సభాధ్యక్షతలో ఇల్లందు బారీ బహిరంగ సభ లో మాట్లాడుతున్న %వీ=రూ% ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు లిపద్మ శ్రీ మందక ృష? మాదిగ ఉద్యమాల కార్యకర్త, దళితరత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ సభలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ సమితి జాతీయ కన్వీనర్ మాజీ ఎంఎల్ఏ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చందా లింగయ్యదొర తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మన్న నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు ధబ్బా సుధాకరన్న,, ఎమ్మార్పీఎస్ - ఆదివాసి సంఘాల జాతీయ కోఆర్డినేటర్ పుట్ట రవిమాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామిమాదిగ, తుడుం దెబ్బ అడ్వైజర్ హైకోర్టు న్యాయవాది పొడుగు శ్రీనాథ్ తుడుం దెబ్బ రాష్ట కార్యదర్శి చింత క ృష? ఆదివాసీ నాయక పోడ్ హక్కుల పోరాట సమితి, నాయక పోడ్ దెబ్బ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఉనేని మధునాయకపోడ్ నాయక పోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్చార్జ్ గాలి సమ్మయ్య, పోలిటీ బ్యూరో సభ్యులు బోల్లెం సారయ్య నాయక పోడ్ దెబ్బ యువసేన రాష్ట్ర నాయకులు ఇన్చార్జి ఇండ్ల సమ్మయ్య, తుడుం దెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ కార్యదర్శి వట్టం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గుడ్ ఫ్రైడే వేడుకలు



ఈ రోజు గుండాల ఎంబి నజరేత్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను పాస్టర్ జోసఫ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మానవుల పాప పరిహారార్థం ఏసుక్రీస్తు సిలువ వేయబడి శిలువపై ఆయన శ్రమలు అనుభవిస్తూ పలికిన ఏడు మాటలు ధ్యానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ జోసఫ్ గారు, సంఘస్తులు మున్నా, శ్యామ్ సన్, పీటర్, ప్రసాద్, యాదగిరి, రవికుమార్, సంధ్య, మీనా, బాలకిస్టమ్మా, రాణి తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి పోర్టల్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు





## రాష్ట ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 18( పల్లె వెలుగు**

వెంకటాపూర్ మండలానికి చెందిన రైతు మొగిలి మాట్లాడుతూ గతంలోని పాలకులు ఏర్పాటు చేసిన ధరిణి తో అనేక ఇబ్బందులకు గురయ్యామని, తమభూమి తమ పేరు మీదికి మార్చుకోవడానికి చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో తమ ఇబ్బందులు తొలిగిపోయే అవకాశం ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు.

**తైనేని సరోజన.** తమ పేరు మీదికి తమ భూమిని మార్చాలని కోరుతూ గత పది సంవత్సరాలుగా అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదని మరో మహిళ రైతు తైనేని సరోజినీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సాదా బైనమా ద్వారా పత్రాలు ఇచ్చినప్పటికీ ధరణి పోర్టల్ లో పేరు నమోదు కాకపోవడంతో రైతుబంధు అందలేదని, బ్యాంకులవారు రుణాలు ఇవ్వలేదని అన్నారు. తన ఇబ్బందులను గుర్తించి నూతన భూ భారతి లో పట్టా అందజేయాలని కోరారు.

**పర్వతాలు...** తాను సాగు చేసుకుంటున్న భూమిలో పలు రకాల పంటలు పండిస్తున్నప్పటికీ నేటి వరకు తన పేరుపై పట్టా కాలేదని మరో రైతు పర్వతాలు తెలిపారు. తాను మోకాపై ఉన్నప్పటికీ ఇతరుల పేరుపై భూమి ఉందని, ఇప్పటికైనా తన పేరుపై పట్టా చేయాలని కోరారు.

## భూభారతి చట్టంతో రైతులకు న్యాయం జరుగుతుంది

**ఈ చట్టాన్ని అధికారులు పారదర్శకంగా అమలు చేయాలి**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**మంత్రులు సీతక్క కొండ సురేఖ, ఎంపీ బలరాం నాయక్**

**ములుగు, జిల్లా బ్యూరో: ఏప్రిల్ 18, ( పల్లె వెలుగు ):** భూభారతి చట్టంతో తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సమస్యలను తీర్చుతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ చట్టాన్ని మండల ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, కొండ సురేఖ లతోపాటు ఎంపీ పోరిక బలరాం నాయక్ హాజరయ్యారు. మొదట హెలికాప్టర్లో వచ్చిన మంత్రులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అప్పటికే వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ములుగు చేరుకోగా వారంతా బైక్ ర్యాలీగా మంత్రులను తీసుకొని ములుగు జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో బాణా సంచాల పేల్చడంతో పాటు మంత్రులను గజమాలతో సత్కరించారు. ఆ తర్వాత భారీ బైక్ ర్యాలీతో వెంకటాపూర్ మండల కేంద్రానికి చేరుకొని భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా హార్ట్ బీలో 18 లక్షల ఎకరాల లో ఆరు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు భూభారతి చట్టంతో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.గిరిజన గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని పొంగులేటి అన్నారు. రైతులు గతంలో సాదా బైనమా కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తొమ్మిది లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని ఆయన ఈ సందరరేగా పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తులో ఉంటారో వారికే పాసుబుక్ ఇవ్వడం జరుగుతుందని గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించుతారని వివరించారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని కులమతాలకు



అతీతంగా పేదవాళ్లకు ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి రైతుల ఆత్మహత్యకులకు కారకులు అయ్యారని నేను భూ సమస్యను పరిష్కరించడానికి రేవంత్ రెడ్డి భూభారతి చట్టం తీసుకువచ్చారని ఆమె తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు సన్న బియ్యం తీయనాలనే సంకల్పంతో రేషన్ కార్డు హోల్డర్లకు సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని సీతక్క తెలిపారు. కాగా ఈ సమావేశంలో మంత్రి కొండ సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, భూపాలపల్లి వరదన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, కె.ఆర్ నాగరాజులు, ప్రిన్సిపల్ సెక్రెటరీ రామక ృషా?రావు, ములుగు జాయింట్ కలెక్టర్ మహేందర్ జి, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, రెవెన్యూ సదస్సులో ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్ తదితరులు భూభారతి చట్టం గురించి మాట్లాడారు.

# ములుగు జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి



**ములుగుజిల్లా బ్యూరో ఏప్రిల్ 18( పల్లె వెలుగు )** శనివారం రోజున ఉదయం 08:00 గంటల నుంచి 09:30 గంటల వరకు ఈ క్రింద పేర్కొన్న 33/11 కెవి ఉపకేంద్రములలో మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున ములుగు, కాసిందేవపేట , అబ్బాపూర్, పందికుంట, పసర, తాడ్వాయి,ధర్మవరం , రామన్నగూడెం, ఏటూరు, సమ్మక్క సారక్క, కమలాపూర్ ఆలుబాక,వెంకటాపూర్ , గోవిందరావుపేట్, వెల్తుర్లపల్లి ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు ప్రకటనలో తెలియజేశారు

# తెలంగాణ రాష్ట్ర లో బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా బిసి లనే ఏకం చెయ్యడ కోసం రాష్ట్ర మంత పర్యటిస్తున్న లిఎమ్మెల్సీ మల్లన్న

**నాగర్ కర్నూలు జిల్లా,** వెల్దంద మండలం కేంద్రంలో స్థానిక బిసి నాయకులు మరియు యువకుల తో రాజ్యాధికార లక్ష్యం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో
బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్
శ్రీ సుధగాని హరిశంకర్ గౌడ్ గారు , ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు,
వట్టే జానయ్య యాదవ్ గారు, కుశ కుమార్, మల్లేష్ యాదవ్, బాస్నమోని శ్రీను, రషీద్, తానేష్ యాదవ్, జక్కుల మల్లేష్ యాదవ్, వావిళ్ళ మహేష్ యాదవ్ మరియు
స్థానికులు నాయకులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com